

## కార్మికులకు అండగా నిలిచేది బిఆర్ఎస్

2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 05 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 265 | పేజీలు : 12 | వెల : 5/-



## సంతాన సాఫల్య కేంద్రాల నుంచే మొదలు!

- మానవ అక్రమ రవాణా నివారణకు చర్యలు
- సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి
- భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు
- కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం కోరిన సుప్రీంకోర్టు
- తదుపరి విచారణ ఆగస్టు 15వ తేదీకి వాయిదా



పిల్లల అక్రమ రవాణా నిరోధానికి సంబంధించిన కేసులో విచారణ చేపడుతున్న సుప్రీంకోర్టు.. సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి సారించింది.

2 లో..



## నిన్నటి వరకు ఓ లెక్క..

# నేటి నుంచి కొత్త లెక్క..

- మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు
- నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు
- రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం
- సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటన

**హైదరాబాద్, నీలగిరివార్త :**

మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని


మిగతా 2వ పేజీలో..



## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌సిగ్నల్

- సుముఖత వ్యక్తం చేసిన కేంద్రం
- 1980 ఎకరాల్లో చేపట్టనున్న నిర్మాణం

2 లో..



## 14 వరకు అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు

- ఈ నెల15న తిరిగి ప్రారంభించాలని ఆదేశాలు
- ఎండల తీవ్రత నేపథ్యంలో సర్కారు తాజా నిర్ణయం

ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులను పొడిగించింది.

2 లో..

## మమత పార్టీకి మరో షాక్

- బిధ్నానగర్ మేయర్ కృష్ణాచక్రవర్తి రాజీనామా
- వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్న వెల్లడి



**కోల్‌కతా, నీలగిరివార్త డెస్క్ :**

పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. బిధ్నానగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కృష్ణా చక్రవర్తి.. గురువారం తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారామె. రాజీనామా అనంతరం ఆమె మాట్లాడుతూ.. 'ఇది పూర్తిగా నా వ్యక్తిగత నిర్ణయం. 16 ఏళ్లుగా నేనీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. ఎవరి పట్లా నాకే

మిగతా 2వ పేజీలో..

# అవయవ మార్పిడి చట్టబద్ధం

- వివిధ రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే అమలు
- బీచ్ షాక్స్ పాలసీకి ఆంధ్ర సర్కారు ఆమోదం
- భీమిలీ తదితర బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా అమలు
- క్వాంటమ్ వ్యాలీ భూములకు స్టాంపు డ్యూటీ మినహాయింపు
- ఏవియేషన్ పాలసీ-2026కు ఏపీ కేబినెట్ ఆమోదం
- కృష్ణాతీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు
- ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు
- మంత్రివర్గ భేటీ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



**అమరావతి, నీలగిరివార్త :**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్నయాలు తీసుకున్న ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ చట్టం అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. 2011 కేంద్ర చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అవయవ మార్పిడి పక్రియలో పారదర్శకత, వైద్య సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణ, తమిళనాడు,

మిగతా 2వ పేజీలో..



## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

- కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు
- ఆస్తి, ప్రాణ నష్టంపై అందని వివరాలు
- రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు
- అమీర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ అమీర్‌పేటలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ - 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

2 లో..

## జనసేన మీటింగ్‌కు పర్మిషన్ ఎందుకివ్వలేదు!

- పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?
- మీటింగ్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి
- ఇంకా సెంటిమెంట్ రాజకీయాలతో మోసం చేస్తే ఊరుకోరు
- బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఆయన మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుందని రాంచందర్ రావు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సెంటమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు

మిగతా 2వ పేజీలో..

## ఇండియా కూటమికి బీటలు

- 8వ తేదీ ఇండీ కూటమిని బహిష్కరించిన డీఎంకె
- హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల



2 లో..

## ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

- ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం
- అఖిలపక్ష భేటీలో కమిటీ చైర్మన్ కేశవరావు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె.కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ..

మిగతా 2వ పేజీలో..



## ఎబోలా.. నం.1

- సూడాన్ ప్రయాణికుడిలో వైరస్ లక్షణాలు
- హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చేరిక

2 లో..



## ఢిల్లీ హెూటల్‌లో అగ్నిప్రమాద ఘటన

- హోటల్ యజమాని అరెస్ట్
- ఈ ప్రమాదంలో 21 మంది మృతి
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2 లో..

## కొడంగల్ లిఫ్ట్‌తో లక్ష ఎకరాలకు నీరు

- ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ పరిశీలన
- త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**నారాయణపేట, నీలగిరివార్త :**

మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా

మిగతా 2వ పేజీలో..


## పాలమూరు ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

- పలు ప్రాజెక్టులను ఏరియల్ సర్వే చేసిన సిఎం
- ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో ఆరా

2 లో..

## కేరళను తాకిన నైరుతి రుతుపవనం

- మరో వారం రోజుల్లో తెలంగాణకు రాక
- జూన్ రెండో వారంలో భారీ వర్షాలకు అంచనా



2 లో..

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- వర్షాభావంపై సన్నద్ధం చేయండి
- వ్యవసాయాధికారులకు మంత్రి తుమ్మల సూచన



2 లో..

# అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

- కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు
- ఆస్తి, ప్రాణనష్టంపై అందని వివరాలు
- రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు
- అమీర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్, నీలగిరివార్త :**
హైదరాబాద్ అమీర్‌పేటలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ – 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అగ్నిప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు వేగంగా వ్యాపించకుండా



ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భవనంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా కొనసాగాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందనే విషయంపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా అమీర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమీర్‌పేట– ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

## సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

**గాంధీ ఆస్పత్రికి తరలింపు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. గురువారం సూడాన్ నుంచి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి.. ఎయిర్‌పోర్టులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించిన వైద్య సిబ్బంది వెంటనే అప్రమత్తయ్యారు. వెంటనే అతన్ని గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి సీసీఎంబీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

## కేరళను తాకిన నైరుతి రుతుపవనం

**మరో వారం రోజుల్లో తెలంగాణకు రాక**



**తిరువనంతపురం, నీలగిరివార్త డెస్క్:** ఇంతకాలం మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లని కబురు వచ్చేసింది. కేరళకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దాంతో కేరళ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక అక్కడ నుంచి తమిళనాడు, కర్నాటక,ఆంధ్రాలకు విస్తరిస్తాయి. మరో వారంలోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ తేదీనే నైరుతి రుతపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగా అంచనా వేసింది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందులయ్యాయి.

## ఢిల్లీ అగ్నిప్రమాద ఘటన

**హోటల్ యజమాని అరెస్ట్**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ఢిల్లీలోని మాల్వీయ నగర్‌లోని ఓ హోటల్‌లో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో 21 మంది మృతిచెందిన ఘటనలో ఆ హోటల్ ఓనర్ లవ్‌కేశ్ బజాజ్‌ను నాలుగు రోజుల పోలీసు కస్టడీకి పంపిస్తూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. జుడిషియల్ మెజిస్ట్రేట్ భాను ప్రతాప్‌సింగ్ ఈ ఆదేశాలు ఇచ్చారు. దర్యాప్తు కోసం కస్టడీలోకి తీసుకోవాలని ఢిల్లీ పోలీసులు అభ్యర్థించారు. అగ్నిప్రమాదం వేళ నిర్లక్ష్యం కింద కేసు బుక్ చేశారు. ఫ్లోరిష్ స్టే బీ అండ్ బీలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిలో ఎక్కువ శాతం మంది విదేశీయులున్నారు. సమీప ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి బంధువులే ఆ మృతుల్లో ఉన్నారు. అయితే ఏ కారణం చేత మంటలు వ్యాపించాయో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఎలోరిష్ స్టే హోటల్ కోసం బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కింద హోటల్ ఓనర్ బజాజ్ లైసెన్సు తీసుకున్నారు. కానీ ఆ లైసెన్సు ప్రకారం అతిథులకు కేవలం ఆరు రూమ్‌లు మాత్రమే ఉంటాయి. ప్రాథమిక విచారణ ప్రకారం.. ఎలోరిష్ స్టేలో 25 రూమ్‌లు ఆపరేటింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. బేస్మెంట్‌లో ఉన్న అకామిడేషన్‌ను కూడా వాడుతున్నారు. ఆ ప్రాపర్టీకి మొత్తం ఓనర్ బజాజ్ ఒక్కడే. జై మిశ్రా అనే వ్యక్తికి మేనేజ్మెంట్ అప్పగించినట్లు ఆయన చెప్పారు. అయితే మిశ్రా కోసం ప్రస్తుతం పోలీసులు గాలిస్తున్నారు. అతను పరారీలో ఉన్నాడు.

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్

**ఆదిలాబాద్, నీలగిరివార్త :** ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎయిర్ పోర్టుకు 1580 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధమైన రాష్ట్ర సర్కార్ ప్రతిపాదన లేఖను రక్షణ శాఖ జాయింట్ సెక్రెటరీ మహంతికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ లేఖ పట్ల సానుకూలత తెలిపింది కేంద్రం. రక్షణ శాఖ చెందిన 400 ఎకరాలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే1580 ఎకరాలు కలిపి 1980 ఎకరాల్లో ఎయిర్ ఫోర్స్ స్టేషన్, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సానుకూలంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. కేంద్రం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే పాయల్ శంకర్.

## 14 వరకు అంగన్‌వాడీలకు సెలవు

**15న తిరిగి ప్రారంభించాలని ఆదేశాలు**

**హైదరాబాద్ , నీలగిరివార్త :** రాష్ట్రంలో భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా మే నెల ముగిసినా ఎండల తీవ్రత, వడగాల్పుల ప్రభావం ఏమాత్రం తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో చిన్న పిల్లలు, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులను పొడిగించింది. వేసవి సెలవులను జూన్ 13 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 14 ఆదివారం కావునా.. 15 నుండి ఈ కేంద్రాలు యథావిధిగా తిరిగి పనిచేయడం ప్రారంభిస్తాయి. నిజానికి ముందస్తు ప్రణాళిక ప్రకారం జూన్ 2వ తేదీ నుంచే అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను పునఃప్రారంభించాలని ప్రభుత్వం భావించింది. అయితే, జూన్ మొదటి వారంలో కూడా ఉష్ణోగ్రతలు 40 నుండి 45 డిగ్రీల సెల్సియస్ దాటుతుండటం, మధ్యాహ్నం వేళల్లో తీవ్రమైన ఉష్ణగాలులు వీస్తుండటంతో తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. చిన్న పిల్లలు ఎండ దెబ్బకు గురయ్యే ప్రమాదం ఉండటంతో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సైతం ఎండల తీవ్రత కారణంగా వేసవి సెలవులను పొడిగించిన సంగతి తెలిసిందే. పాఠశాలల మాదిరిగానే అంగన్‌వాడీ కేంద్రాలను కూడా జూన్ 14 వరకు మూసి ఉంచాలని, విద్యాసంస్థలతో పాటే జూన్ 15న ఒకేసారి తెరవాలని ప్రభుత్వం భావిస్తోంది.

## అవయవ మార్పిడి చట్టబద్ధం

మొదటిపేజీ తరువాయి..

కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే అమలులో ఉన్న విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. సుప్రీం కోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భీమిలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, చీరాల బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పాలసీ అమలు చేయనున్నారు. గోవా, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల అనుభవాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే బీచ్ షాక్స్‌లు తెరిచి ఉంచడానికి అనుమతి ఇవ్వనున్నారు. పరిమిత రకాల మద్యం విక్రయాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే తదుపరి విస్తరించే అవకాశం ఉంది. రాజధాని అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామిక పార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి వివిధ రంగాల్లోని ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## ఇండియా కూటమికి బీటలు

- 8వ తేదీ ఇండీ కూటమిని బహిష్కరించిన డీఎంకె
- హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత



కాంగ్రెస్ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- వర్షాభావంపై సన్నద్ధం చేయండి
- అధికారులతో మంత్రి తుమ్మల

**హైదరాబాద్, నీలగిరివార్త :**
వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల



కాల్చివేతలపై పర్యవేక్షణచేస్తున్నట్లు చెప్పారు.వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

## కార్మికులకు అండగా నిలిచేది బిఆర్ఎస్

**జలమండలి గేట్ మీటింగ్‌లో తలసాని**

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పోరాడేది గులాబీ జెండా మాత్రమేనని మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం ఖైరతాబాద్ జలమండలి కార్యాలయం వద్ద నిర్వహించిన గేట్‌మీటింగ్‌కు ఆయన హాజరై ప్రసంగించారు. వాటర్ బోర్డులో 50 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం 650మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వాటర్ వర్క్స్ బోర్డులోని ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై అవగాహన ఉన్న రాంబాబు యాదవ్‌ను 6 వ తేదీన జరిగే గుర్తింపు ఎన్నికలలో గెలిపించుకోవాలని తలసాని పిలుపునిచ్చారు. మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకున్న ముఖ్యమంత్రి రెండున్నర సంవత్సరాలలో ఒక్కసారైనా సమీక్ష చేశారా?



అని ప్రశ్నించారు. మీ సమస్యలపై ముఖ్యమంత్రికే పట్టింపు లేనప్పుడు ఆ పార్టీకి సంబంధించిన వ్యక్తిని గెలిపిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన చేతకాక ప్రశ్నించే వారిపై ఎదురుదాడి చేస్తున్నారని, అక్రమ కేసులు పెడుతున్నారని తలసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం అవగాహన, ప్రణాళిక లేకుండా మూడు కార్పొరేషన్లుగా విభజించి ఉద్యోగులు, ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని తలసాని ఆరోపించారు.

## నేటి నుంచి కొత్త లెక్క..

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూసేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో మూడేళ్లు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు.

## సంతాన సాఫల్య కేంద్రాల నుంచే మొదలు!

- మానవ అక్రమ రవాణా నివారణకు చర్యలు
- సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి
- భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు
- కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం కోరిన సుప్రీంకోర్టు
- తదుపరి విచారణ ఆగస్టు 15వ తేదీకి వాయిదా

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** పిల్లల అక్రమ రవాణా నిరోధానికి సంబంధించిన కేసులో విచారణ చేపడుతున్న సుప్రీంకోర్టు.. సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి సారించింది. ఈ కేసులో అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న సీనియర్ అడ్వకేట్ అపర్ణా భట్ చేసిన సూచనలను పరిశీలించింది. మానవ అక్రమ రవాణాను నిరోధించేలా సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల కోసం ప్రత్యేక మార్గదర్శకాలు (ఎస్ఓపీ) లేవని ఆమె ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సరోగసీ, ఐవీఎఫ్ క్లినిక్స్ నియంత్రణ కోసం తీసుకొచ్చిన ఏఆర్టీ చట్టంలో అనేక నిబంధనలు ఉన్నప్పటికీ, చిన్నారుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక ప్రోటోకాల్ లేదని అపర్ణా భట్ పేర్కొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు ప్రధానంగా వైద్య ప్రమాణాలు, మౌలిక వసతులకే పరిమితమయ్యాయని వివరించారు. ఈ నేపథ్యంలో నిబంధనలను మరింత కట్టుదిట్టం చేసేందుకు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ సూచనలతో సమగ్ర విధానాన్ని రూపొందించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 19కి వాయిదా వేసింది.

## మమత పార్టీకి మరో షాక్

మొదటిపేజీ తరువాయి..

అసంతృప్తి లేదు. నిబంధనల ప్రకారమే రాజీనామా చేశా. నాకు నేను కొంత సమయం కేటాయించాలి అనుకుంటున్నాను. కౌన్సిలర్‌గా కొనసాగుతూ ప్రజలకు సేవ చేయదలచుకున్నాను' అని చెప్పారు. టీఎంసీ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీకి సన్నిహితురాలిగా ఉన్న కృష్ణా చక్రవర్తి తన రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. స్థానిక కార్పొరేషన్ అధికారులూ ఆమె రాజీనామా లేఖ అందిన విషయాన్ని ధ్రువీకరించారు. అలాగే రాష్ట్ర పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి, అదనపు ప్రధాన కార్యదర్శికి కూడా లేఖ ప్రతులను పంపినట్లు అధికారులు తెలిపారు. ఆమె రాజీనామా ఆమోద ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుందని స్పష్టం చేశారు.

## పాలమూరు ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

- ప్రాజెక్టులను ఏరియల్ సర్వే చేసిన సిఎం
- ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో ఆరా

**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమశిలలో ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. జిల్లా పరిధిలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా ఏరియల్ సర్వే నిర్వహించారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు, కృష్ణా–భీమా నదులపై ప్రతిపాదించిన నూతన బ్యారేజీల స్థలాలు, జూరాల ప్రాజెక్టు డ్యామ్‌ను సీఎం వీక్షించారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను తెలుసుకున్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టు ఎంతో కీలకం కానుండటంతో దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఏరియల్ సర్వే అనంతరం నీటిపారుదల శాఖ అధికారు లతో మాట్లాడారు.పాలమూరు జిల్లాలో పెండిం గ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులన్నింటినీ



వేగవంతం చేయాలని ఆదేశించారు.

### కొడంగల్ లిఫ్ట్‌తో లక్ష ఎకరాలకు నీరు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను గురువారం పరిశీలించారు. ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## జనసేన మీటింగ్‌కు పర్మిషన్ ఎందుకివ్వలేదు!

మొదటిపేజీ తరువాయి..

జరుగుతున్నాయని రాంచందర్‌రావు ఆగ్రహించారు.తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో? బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు? అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు? అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం చేస్తాం..

మొదటిపేజీ తరువాయి..

విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# భూసార రక్షణ, పర్యావరణ పరిరక్షణతోనే స్థానిక ఆహార భద్రత

పర్యావరణ వేత్త డాక్టర్ సాయి భాస్కర్ రెడ్డి

గ్రామాల్లోని పంట వ్యర్థాలతోనే 30-40 మందికి ఉపాధి కల్పించవచ్చు

వాతావరణ మార్పులకు భూమిని పచ్చగా ఉంచడమే ఏకైక విరుగుడు

మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ శీను నాయక్

గ్రామ రైతులతో అవగాహన కార్యక్రమం

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రస్తుత రోజుల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి, స్థానిక ఆహార భద్రతతో పాటు దేశ ఆహార భద్రతను కాపాడాలంటే భూసార రక్షణ, పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ సాయి భాస్కర్ రెడ్డి అన్నారు. మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్, ప్రముఖుల సమక్షంలో జరిగిన ఒక ప్రత్యేక సమావేశంలో డాక్టర్ సదన్ ఐలయ్య మరియు స్థానిక నేతలతో కలిసి ఆయన మాట్లాడారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం రసాయన ఎరువుల వాడకం వల్ల సాగు ఖర్చులు పెరిగి, వాతావరణ మార్పుల వల్ల రైతులు వ్యవసాయం చేయడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రకృతి ప్రసాదించిన ప్రతి గడ్డిపూసకు ఎంతో విలువ ఉందని, గ్రామంలో లభించే పంట వ్యర్థాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అటు పర్యావరణాన్ని, ఇటు భూమాతను కాపాడుకోవచ్చని సూచించారు.ఉపాధి కల్పన -- సుస్థిర వ్యవసాయం: గ్రామాల్లో వృధాగా పోయే పంట వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తే.. కేవలం ఏడాది కాలంలోనే ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, స్థానికంగా 30 నుండి 40 మందికి ఉపాధి, జీవనోపాధి కల్పించవచ్చు.?వాతావరణ మార్పులకు విరుగుడు: గ్లోబల్ వార్మింగ్, క్లైమేట్ చేంజ్ వంటి వాతావరణ మార్పులకు భూమిని పచ్చగా ఉంచడం, మట్టి నాణ్యతను పెంచడం ఒక్కటే సరైన విరుగుడు.?భూమాతకు గౌరవం: జీవకోటికి ఆధారం అయిన భూమాతను గౌరవించి, నేలను రసాయనాల బారిన పడకుండా కాపాడుకోవడం మనందరి బాధ్యత.?ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి భాస్కర్ రెడ్డితో పాటు డాక్టర్ సదన్ ఐలయ్య , మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ , స్థానిక రైతులు మరియు పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

# దేవరకొండలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభ విజయవంతం

రెండో వార్డులో కౌన్సిలర్ పొట్ట మురళి అధ్యక్షతన జరిగిన సభ

ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ, కమిషనర్ రామదుర్గారెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం నుంచి ప్రారంభమైన ప్రత్యేక వార్డు సభల్లో భాగంగా, రెండో వార్డులో నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభ అత్యంత విజయవంతమైంది. వార్డు కౌన్సిలర్ పొట్ట మురళి అధ్యక్షతన ఈ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మరియు వార్డు అధికారులు 99 రోజుల ప్రణాళికలోని ముఖ్యాంశాలను ప్రజలకు వివరించారు. వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ.?ఎస్.డబ్ల్యూ.ఎం నియమాలు-2026 అమలు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ.?మొక్కల పెంపకం, మురుగు కాలువల శుభ్రత, వర్షపు నీటి నిర్వహణ.?రహదారులు మరియు వీధి దీపాల సక్రమ నిర్వహణ వంటి పౌర వసతుల కల్పనపై అవగాహన కల్పించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ మాట్లాడుతూ, వార్డు సభల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన ప్రగతి ప్రణాళికా అంశాలపై ప్రజలు చైతన్యవంతులై పూర్తి అవగాహన కలిగి ఉండాలని



పిలుపునిచ్చారు.వార్డు కౌన్సిలర్ పొట్ట మురళి మాట్లాడుతూ.. రెండో వార్డులో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు స్వంత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తెచ్చారు. వీటితో పాటు వీధి దీపాల ఏర్పాటు, చెత్తాచెదారం తొలగింపు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, వార్డు ఆఫీసర్ ఇ. ఆనంద్, విద్యుత్ లైన్‌మెన్ వినోద్, ఆర్‌పీ సాజిదా బేగం, స్థానిక మహిళలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్డుల వారిగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభ

ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు కమిషనర్ రామదుర్గారెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం నుంచి ప్రారంభమైన ప్రత్యేక వార్డు సభల్లో భాగంగా, రెండో వార్డులో నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభ అత్యంత విజయవంతమైంది. వార్డు కౌన్సిలర్ మూడవ వార్డు కౌన్సిలర్ అంకురి సుమలత రాజేష్ అధ్యక్షతన ఈ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మరియు వార్డు అధికారులు 99 రోజుల ప్రణాళికలోని ముఖ్యాంశాలను ప్రజలకు వివరించారు.వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ.?ఎస్.డబ్ల్యూ.ఎం నియమాలు-2026 అమలు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ.?మొక్కల పెంపకం, మురుగు కాలువల శుభ్రత, వర్షపు నీటి నిర్వహణ.?రహదారులు మరియు వీధి దీపాల సక్రమ నిర్వహణ వంటి పౌర వసతుల కల్పనపై అవగాహన కల్పించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ మాట్లాడుతూ, వార్డు సభల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన ప్రగతి ప్రణాళికా



అంశాలపై ప్రజలు చైతన్యవంతులై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ అధికారి శక్రు నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, యాదగిరి కొండల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుటుంబ సలహా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 4 :**

కుటుంబాల్లో తలెత్తే వివిధ సమస్యలకు పరిష్కారం చూపేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నెల్లికంటి సత్యం సూచించారు.గురువారం చండూరులో మహిళా సంఘాల వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుటుంబ సలహా కేంద్రాన్ని ఆయన, డీఆర్‌డీఓ పీడీ శేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ విభేదాలు, దాంపత్య కలహాలు, గృహహింస వంటి సమస్యలను చర్చలు, కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు ఈ కేంద్రం సేవలు అందిస్తుందని తెలిపారు.కుటుంబ వ్యవస్థ బలోపేతానికి ఇటువంటి కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్న ఆయన, న్యాయపరమైన చర్యలకు వెళ్లే ముందు కౌన్సెలింగ్ ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలని ప్రజలకు సూచించారు. మహిళలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించిన దూబగుంట రోషమ్మను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే



లక్ష్యంతో మహిళా సంఘాల ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు రామలింగయ్య, సోమయ్య, మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాస్ ,ఏపీఎం యాదయ్య, ఏరుగొండ పుల్లయ్య,,అహల్య రెడ్డి, సీసీలు సత్తయ్య, శ్రీశైలం, అంజయ్య, సిలువేరు ధనమ్మ వివో ఏలు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ పట్టణ నూతన బస్టాండ్ శంకుస్థాపన స్థల పరిశీలన

పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి వై.నాగిరెడ్డి.స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అత్యాధునిక బస్టాండ్ నిర్మాణం కొరకు సుమారు మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మంజూరు చేయడం జరిగింది. ఇట్టి బస్టాండ్ నిర్మాణంలో స్థల పరిశీలన కొరకు గురువారం తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి కి స్వాగతం పలికి ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని వారితో కలిసి హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్,14వ,వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు,ఆర్టీసీ మేనేజర్ శ్రీనివాస్ అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ,ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,కంట్రోలర్ ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం అయ్యింది

మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలు గురువారం మూడో వార్డులో అభయాంజనేయ స్వామి దేవాలయ కళ్యాణ మండపం యందు ఒకటి,రెండు మూడు,నాలుగు వార్డు సభలను కలిపి నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మూడవ వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా 99 రోజులపాటు జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయబడిందని,జూన్ 12 వరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో వార్డులలో వార్డు సభలను నిర్వహించనున్నామని,ఈ వార్డు సభలలో మొక్కలు నాటడం,జల సంరక్షణ,మన సంరక్షణ,వర్షపు నీటి నిల్వ, పారిశుధ్య పూడికతీతలు,వార్డులలో బహిరంగ ప్రదేశాల్లో పిచ్చిమొక్కల తొలగింపు నిర్వహణ,త్రాగునీరు,సురక్షిత త్రాగునీటి సరఫరా నిర్వహణ,స్వచ్ఛ సర్వేక్షణ గురించి సమగ్ర అవగాహన కల్పించి ఉన్నామని,ప్రజల నుండి వినతులు తీసుకొని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి.సంపత్ రెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ మోదాల కామేశ్వరి సైదులు,రెండో వార్డు కౌన్సిలర్ కోడి ఉపేందర్ జ్యోతి,నాలుగో వార్డు కౌన్సిలర్ దొంతి రెడ్డి పద్మ,మున్సిపల్ కమిషనర్ సతీష్,ఎస్ఐ బలరాం రెడ్డి,అగ్రికల్చర్ అధికారి,ఎఈఓ రమ్య,విద్యుత్ శాఖ అధికారులు,కరెంట్ రెవెన్యూశాఖ అధికారులు,ఫైర్ శాఖ,మున్సిపల్ అధికారులు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగిని యాతాకుల లక్ష్మి మృతి బాధాకరం

విశ్రాంత ఉద్యోగులు శాఖమూడి అప్పారావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 04**

మునగాల:మండలకేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో నివసిస్తున్న విశ్రాంత ఉద్యోగిని యాతాకుల లక్ష్మి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆమె మృత దేహానికి విశ్రాంతి ఉద్యోగులు శాఖమూడి అప్పారావు, సంజీవరావు, లు పూలమాలతోనివాళు లర్పించారు. ఈసందర్భంగా శాఖమూడి అప్పారావు మాట్లాడుతూ, ఇటీవల మండల కేంద్రంలో నిర్మించిన పెన్షనర్ల భవనంకు తన వంతు సహాయ సహకారాలు అందించి విశ్రాంతి ఉద్యోగులకు తోడుగా నిలిచారని అన్నారు. వారి మృతి చాలా బాధాకరమని వారి మృతికి విశ్రాంత పెన్షనర్ల తరపున ప్రగాఢ సానుభూతి అని అన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కోఇంచార్జ్ లంజపల్లి శ్రీను మాదిగ, ఆర్.ఎం.పి వైద్యులు ఇరుకు శ్రీను, కోట ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసిన గ్రామ సర్పంచ్ బొల్లం యమునా లింగరాజు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:జూన్ 04**

మునగాల:మండలపరిధిలో జగన్నాధపురం గ్రామంఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసిన గ్రామ ఆశవర్కర్ గుడిపూడి భాగ్యలక్ష్మి.మరియు గ్రామ సర్పంచ్ బొల్లం యమునా లింగరాజ్. గ్రామకార్యదర్శి జెట్టి అనిత.మహిళాసంఘం, సభ్యురాలు వెంపటి ప్రమీల.గ్రామ ఆశవర్కర్ మాట్లాడుతూ.ఉపాధి హామీకూలీలను వాటర్ లో కలుపుకొని తాగాలని మరియు ఎండల విపరీతంగా ఉండటం కారణం వల్ల వడగాలులు వల్ల వాటర్ ఎక్కువగా తాగాలని గ్రామ ఆశ వర్కర్ సూచించారు. వర్షాల నేపథ్యంలో శు భ్రత పాటించాలని నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని. చెత్తాచెదారాన్ని లేకుంట చూసుకోవాలని. రాగల రోజుల్లో దోమలు విపరీతంగా ఉండే అవకాశాలుంటాయని డెంగు మలేరియా వ్యాధులు దూరంగా ఉంచుకోవాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు తదితరులుపాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా ఓరుగంటి ప్రభాకర్..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 4**

మునగాల:తెలంగాణరాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన సీనియర్ నాయకుడు ఓరుగంటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ వాసవి భవన్ లో రాష్ట్ర కమిటీ నియామకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.?ఈ సందర్భంగా ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఈ నియామకంలో పూర్తి సహకారం అందించిన రాష్ట్ర మహాసభ సీనియర్ నాయకులు ఊరే లక్ష్మణ్, జిల్లా మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమరి నారాయణరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా చైతన్యవంతులను చేసేందుకు, మహాసభ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



## వైన్స్ నిర్వాహకులకు ముందస్తు సమాచారం

టాస్క్ ఫోర్స్ వస్తుందని వైన్స్ క్లోజ్ చేయించిన వైనం..

ఎక్షైజ్ ఆఫీస్ ముందు మిర్యాల నాగేశ్వరరావు, సయ్యద్ బాబా ఆగ్రహం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 04**

మునగాల:కేసు నమోదైన వైన్ షాపును నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణ ప్రముఖులు మిర్యాల నాగేశ్వరరావు, సయ్యద్ బాబా మండిపడ్డారు. గురువారం కోదాడ ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.?ఖమ్మం క్రాస్ రోడ్డులో ఉన్న స్వాగత్ వైన్స్‌పై గత నెల చివరలో కేసు నమోదైనా యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీల కోసం వస్తున్న విషయం తెలుసుకున్న ముందస్తుగా వైన్ షాప్ నిర్వాహకులకు సమాచారం ఇచ్చి షాపును మూసివేయించారని ఆరోపించారు.ఉన్నతాధికారుల తనిఖీలకు సహకరించకుండా, అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, సదరు వైన్స్ లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



## హోరా..హోరీగా.. కోదాడ పెద్ద చెరువు మత్స్య సహకార సంఘం ఎన్నిక.

ఓట్ల లెక్కింపు జాప్యం.... పొద్దు పోయిన తర్వాత తుది ఫలితం వెల్లడి....

మెజార్టీ డైరెక్టర్ పదవులు కైవసం చేసుకున్న నాగేంద్రబాబు ప్యానల్...

ప్రత్యర్థి మహేష్ ప్యానల్ లో మహేష్ ఒక్కడి కే విజయం.

చైర్మన్ ఎన్నిక రేపు..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 04**

మునగాల:కోదాడ పెద్ద చెరువు మత్స్య సొసైటీ ఎన్నికలు పోలీసు బందోబస్తు మధ్య హోరాహోరీగా జరిగాయి. కోదాడ పెద్ద చెరువు సొసైటీలో 550 మంది సభ్యులు ఉన్నారు.కాగా 9 డైరెక్టర్ పదవులు ఉన్నాయి.కాగా ఒక పదవి ఏకగ్రీవం కాగా బుధవారం 8 డైరెక్టర్ పదవులకు ఎన్నికల అధికారులు పోలింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టారు. సొసైటీ కి మహేష్ ప్యానల్, నాగేంద్రబాబు ప్యానల్ పోటీ పడగా నాగేంద్ర బాబు ప్యానెల్ లో నాగేంద్రబాబు తో పాటు 7 డైరెక్టర్ పదవులు కైవసం చేసుకున్నారు. ప్రత్యర్థిగా ఉన్న మహేష్ ప్యానెల్ లో మహేష్ తప్ప ఎవరు విజయం సాధించలేదు. దీంతో నాగేంద్రబాబు చైర్మన్గా ఎన్నిక అవుతారని ఆ ప్యానల్ వర్గాలు భావిస్తున్నాయి. ఓట్ల లెక్కింపులో తీవ్రమైన జాప్యం జరగడంతో పొద్దు పోయే వరకు కూడా తుది ఫలితం వెల్లడి కాలేదు. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన అనంతరం ఎన్నికల అధికారి తుది ఫలితాలు వెల్లడించారు. డైరెక్టర్లుగా విజయం సాధించిన వారు వీరేగాదె మహేష్, శీలం నాగేంద్రబాబు, ఐతనబోయిన వెంకన్న, వేముల గోపి, శీలం లక్ష్మయ్య, గుండ్లపల్లి రామారావు, పిట్టల రామయ్య, రెడ్డి బోయిన ఉపేందర్ ఎన్నికల అధికారి వి.ఇందిరా గెలిచిన డైరెక్టర్లకు ధ్రువీకరణ పత్రాలను



అందజేశారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టౌన్ ఎస్సై సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా ముగిసాయి

## గ్రామసభలో ఆయాశాఖల అధికారులు సూచించిన సలహాలు"సూచనలు ప్రతిఒక్కరు పాటించాలి. గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 04**

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం. 99 రోజుల పాటు జరుగుతున్న. ప్రజా పాలన బి ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభ గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆకుపాముల పశువైద్య అదికారి హరిత ప్రత్యేక అధికారిగా వ్యవహరించారు. ముందుగా,తెలంగాణా జాతీయ గీతం ఆలపించారు. తదుపరి వివిధ శాఖలఅధికారులు. రాబోయే రోజుల్లో.వచ్చే సీజనల్ వ్యాధులు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం. ప్రభుత్వ వైద్యం. ఓటర్ల జాబితా,ప్రత్యేక సవరణ పారిశు ధ్యం పరిసరాల పరిశుభ్రత జల సంరక్షణ మొక్కల పెంపకం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరు బీమా రక్షణ కలిగి ఉండాలని .పంట మార్పిడి . స్వల్పకాలిక వరి రకాలు,పంటల వైవిధ్యకరణ కు సంబంధించిన అంశాలను. గ్రామ ప్రజలకు రైతులకు మహిళలకు అవగాహన కల్పించారు. తదుపరి గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణమాట్లాడుతూ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ 99 రోజుల పాటు జరిగే. పల్లె ప్రగతి- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం. నూతనంగా గెలిచిన సర్పంచ్లకు ఎంతో ఉపయోగపడుతుందని అలాగే ఇలా ప్రత్యేక గ్రామసభల ద్వారా అన్ని శాఖల అధికారులను గ్రామస్థాయిలోకి తీసుకువచ్చి ప్రజలకు ఉపయోగపడే వివిధ అంశాలను ప్రజలకు వివరించడం ద్వారా వారికి మంచి అవగాహన కలుగుతుందని. అందుకే గ్రామ ప్రజలు ఇలాంటి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని. తద్వారా అధికారులు సూచించే సలహాలు సూచనలను పాటించి మంచి ఫలితాలను సాధించాలని అన్నారు,ఈకార్యక్రమంలో. గ్రామ ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ మండలవ్యవసాయశాఖ అధికారి బుంగ రాజు, వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా, పచ్చిపాల అశ్విని రేవూరి కళ్యాణి బాబు, మీసాల బిక్షం, పంచాయతీ కార్యదర్శి రెవెన్యూ, విద్యుత్తు, వైద్యాధికారి,పోలీస్ శాఖ.తపాలశాఖ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి .వీబీకే,తదితర శాఖల అధికారులు మహిళలు రైతులు యువత తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కావాలి

ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో మొక్కను నాటాలి

గుడిసెలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 4 :**

:పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రకృతిని కాపాడేందుకు ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ గురువారం చండూరు మండలం, బంగారుగడ్డ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, పర్యావరణ వారోత్సవం లో భాగంగా జూన్ 12 వరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చెత్తను వీధుల్లో వేయకుండా ప్రత్యేక చెత్త బుట్టలను ఏర్పాటు చేశామని, గ్రామం స్వచ్ఛతలో ఆదర్శంగా నిలిచి స్వచ్ఛ పురస్కారాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా లభించే నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. గ్రామంలోని బోర్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడతలో అర్హులకు ఇళ్లు మంజూరు చేశామని, రెండో విడతలో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామని తెలిపారు. రోడ్డు విస్తరణ కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంటే సర్వే నిర్వహించి స్థలాలు పరిశీలించమన్నారు. మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.1 లక్ష రుణ సదుపాయం కల్పిస్తామన్నారు.విద్యార్థులు పదో తరగతి తర్వాత చదువును మధ్యలో ఆపకుండా ఇంటర్, డిగ్రీ స్థాయిలో విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలు, మెడికల్, నర్సింగ్ కళాశాలలు, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మహిళల ఆర్థిక సాధికారత కు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు వంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, స్వయం ఉపాధి



చేపట్టాలనుకునే మహిళా సంఘాలకు రుణాలు అందిస్తామని తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉండే పరిస్థితుల్లో రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే కందులు, పెసర్లు, మినుములు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించి డెంగ్యూ వంటి వ్యాధులను అరికట్టవచ్చన్నారు. గ్రామంలో పారిశు ద్ధ్యాన్ని మెరుగుపరచడం, తాగునీటి నాణ్యతను విలేజ్ వాటర్ లెవల్ కమిటీ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన చెట్లను నరికివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చితే రూ.5 వేల జరిమానా, ఇతరుల పంటలకు నష్టం కలిగించేలా కాల్చితే రూ.25 వేల జరిమానా విధిస్తామని, అవసరమైతే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు.?ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ గ్రామపంచాయతీకి 500 ప్లేట్లు, 500 గ్లాసులను విరాళంగా అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలో ఇంకుడు గుంతలను నర్సరీలను పరిశీలించి తల్లి పేరుతో రావి మొక్కను నాటారు. ప్రతి కుటుంబం ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు అంతకు ముందు వ్యవసాయ, హర్టికల్చర్, ఆరోగ్యశాఖ అధికారులతో వానాకాలంలో ఎలాంటి పంటలు వేయాలి? ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శంకర్ నాయక్ , తహసిల్దార్ రవికాంత్ శర్మ ,ఎంపీడీవో బండారు యాదగిరి, ఇంచార్జ్ ఎం పి ఓ, కార్యదర్శి కోటి, అగ్రికల్చర్ డివిజన్ ఏడి వేణుగోపాల్, సర్పంచ్ బోయపల్లి సునీత, శ్రీను, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.
?

# మైనంపల్లి చొరవతో గాంధీనగర్‌కు మళ్లీ నీటి వెలుగు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మౌలాలి గాంధీనగర్‌లో గత కొంతకాలంగా బోరు చెడిపోవడంతో కాలనీవాసులు తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానిక కాంగ్రెస్ నాయకులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కొత్త బోరు మోటర్, సర్వీస్ వైర్, పైపులు తదితర అవసరమైన సామగ్రిని మంజూరు చేయించారు. గురువారం వాటర్ వర్క్స్ సిబ్బంది కొత్త బోరు మోటర్‌ను విజయవంతంగా బిగించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో కాలనీవాసుల నీటి సమస్యకు తక్షణ ఉపశమనం లభించింది. ఈ కార్యక్రమంలో 186 డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, వర్కిగ్ అధ్యక్షులు వెంకన్న, ఫెడరేషన్ అధ్యక్షులు చుంకు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూసుఫ్ భాయ్, సత్తన్న, మంద భాస్కర్ మాదిగ చందు (చంద్రకాంత్), షకీల్, దేవసహాయం, అత్తర్ సాయి కుమార్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీ అధ్యక్షులు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, రవి, కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సాదిక్, గున్నాల ప్రవీణ్ గౌడ్, సుధాకర్, శివ గౌడ్, సాయి, సందీప్, రాము, సిద్ధులు, రాజు, బిక్షపతి, లింగేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గాంధీనగర్ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన మైనంపల్లి హనుమంతరావు కు సంబంధిత అధికారులకు మరియు కాంగ్రెస్ నాయకులకు కాలనీవాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక వర్గం అత్యవసర సమావేశం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక వర్గము తేది 3 -6-2026 అత్యవసర సమావేశము నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రస్తుతం నిర్మాణదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కూలంకుషంగా చర్చించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.ప్రభాకర్ రావు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్లో సెంట్రింగ్ కార్మికుల రేట్లు వ్యవహారంలో సెంట్రింగ్ కార్మికులు సైట్లు దగ్గరికి వచ్చి బిల్డర్స్ అసోసియేషన్ రేట్లు పెంచినట్లుగా చెబుతూ వారి యొక్క అగ్రిమెంట్ పేపర్లు పట్టుకుని అందరూ సంతకం పెట్టాలని కోరుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చినట్టుగా అసోసియేషన్ సభ్యులకు తెలియపరిచారు. వారు మాట్లాడుతూ హైదరాబాదులోని ఏ అసోసియేషన్స్ అనగా క్రెడాయ్ , నేరేడుకో అలాగే టి.బి.ఎఫ్ ప్రతినిధులు ఎవరు కూడా రేట్లు పెంచినట్టుగా ఎక్కడ ఎవరికి చెప్పి ఉండలేదని తెలియపరిచారు. ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సెంట్రింగ్ కాంట్రాక్టర్ల రేట్లు పెంపుని వ్యతిరేకిస్తూ, సెంట్రింగ్ కాంట్రాక్టర్ల మిగిలిన కోరికలు అయిన హెల్త్ కార్డు విషయంలో కానీ ఈ.ఎస్.ఐ వ్యవహారంలో కానీ అదేవిధంగా కార్మికులకు ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం నుంచి పొందే ఏదైనా ఎక్స్గ్రేషియా విషయంలో కానీ అన్ని అసోసియేషన్లు కార్మికులకి అండగా ఉండి చేయూతనందిస్తామని తెలియపరిచారు. ప్రస్తుత రేట్లు పెంపుదల అనేది ఎవరి వ్యక్తిగతం వారిది కానీ అసోసియేషన్లు ఎవరికి ఎటువంటి బాధ్యత లేదని నచ్చిన వాళ్ళు వాళ్లకు తోచిన రేటు పెంచి వారి యొక్క కాంట్రాక్టర్ తో మాట్లాడుకోవాల్సిందే గాని ఏ ఒక్క అసోసియేషన్ పెంపును సమర్థించలేదని తెలియపరిచారు. అదేవిధంగా ఎవరైనా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల ప్రతినిధులు సైట్ల వద్దకు వచ్చి ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నం చేస్తే వారి మీద క్రిమినల్ కేసులు పెట్టడానికి కూడా అసోసియేషన్ సభ్యులు వెనుకాడరని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం బిల్డర్స్ ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య అయినా ట్రాన్స్ఫార్మర్ వ్యవహారం మీద కూడా అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ట్రాన్స్ఫార్మర్ వ్యవహారాల్లో తీసుకొచ్చిన మార్పుల వల్ల బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తు ఎరిగి, అదేవిధంగా ప్రస్తుతం ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు చేసిన మార్పుల వల్ల జరుగుతున్న ఇబ్బందులు గుర్తు ఎరిగి తక్షణము బిల్డర్లకు ట్రాన్స్ఫార్మర్స్ మరియు మీటర్లు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను తదనుగుణంగా కొనుగోలుదారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను తక్షణం పరిష్కరించాలని, దానికోసం భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుందామని సభ్యులను కోరడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వము ప్రతిపాదించిన మార్కెట్ విలువల పెంపు గూర్చి మాట్లాడుతూ ల్యాండ్స్ రేట్లు పెంచడంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండదు కానీ అపార్ట్మెంట్ల , ఎస్. ఎఫ్. టి. రేట్లు విషయం లో ప్రభుత్వం పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా ఎస్ ఎఫ్ టి రేట్లు పెరగడం వలన కొనుగోలుదారుడు మీద అధిక భారం స్టాంప్ డ్యూటీ అదే విధంగా జిఎస్టి రూపంలో పడుతుందని అందువల్ల



కొనుగోలుదారునికి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా లోగడ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో చేసిన విధంగా ఎఫర్టబుల్ హౌసింగ్ స్కీమ్ కింద స్టాంప్ డ్యూటీ లో తగ్గుదల చేయాలని అదేవిధంగా మహిళల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినచో మరియొక 1% తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం ఇవ్వాలని ప్రతిపాదించారు. చిన్న బిల్డర్స్ యొక్క మనుగడ కోసం ప్రభుత్వం తక్షణం కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొన్ని ప్రాంతాలలో 22 ఏ జాబితాలో చేర్చిన భూములను మరొక్కసారి సరిచూసి, లోగడ జిహెచ్ఎంసి గాని హెచ్ఎండిఏలు ద్వారా కానీ వేసిన లేఔట్లలో ఫ్లాట్స్, అదేవిధంగా బిల్డింగ్ పర్మిషన్లు తీసుకుని కన్స్ట్రక్షన్ చేసి ఆక్యుపెన్సి సర్టిఫికెట్లు పొందిన బిల్డింగుల ను కూడా సర్వే నెంబర్ల ఆధారంగా 22 ఏ జాబితాలో చేర్చడం జరిగింది. ఈ విధంగా జరిగిన పొరపాట్లను గుర్తించి సవరణ చేయవలసిందిగా ప్రభుత్వానికి విన్నవించారు. ఈ మీటింగ్ లో ప్రగతి నగర్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వి. శ్రీనివాస్ , బి.రాజా రెడ్డి , నారాయణరెడ్డి , గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మిరియాల రాఘవరావు , కే.రాజారెడ్డి , పి.బి.ఎస్. విశ్వనాథ్ ,సమ్మెట ప్రసాద్ , శశిధర్ రెడ్డి , స్వప్న శ్రీనివాస్ ,ఉప్పల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకుల సత్యనారాయణ , ఎస్ రమేష్ , జక్కా వెంకటరెడ్డి , సి. హెచ్ మురళి , పద్మాకర్ రెడ్డి ఈస్ట్ జోన్ బిల్డర్స్ ప్రతినిధులు టి. నరసింహారావు , కూకట్పల్లి జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కే.చక్రపాణి , బి.గోపాల్ , యోగేంద్ర సింగ్ అదేవిధంగా గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ టీ. విద్యాసాగర్ , మధు, రమేష్ బాబు, మోహన్ రావు , సురేష్ పాల్గొన్నారు. చిన్న బిల్డర్స్ యొక్క మనుగడ కోసం ఒక జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు అందజేయాలని, ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని సమకూరుస్తున్న నిర్మాణ రంగాన్ని కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, తదనగుణంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ప్రతినిధులు చెప్పారు. ప్రభుత్వం చిన్న బిల్డర్లు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను తక్షణంపరిష్కరించ వలసిందిగా కోరుకుంటూ లేనియెడల నిర్మాణాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ వారి యొక్క నిరసన తెలియజేయడానికి కూడా కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు.

# వైభవంగా నూతన కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ల కు సన్మాన కార్యక్రమం..

**హైదరాబాద్ నీలగిరి వార్త..**

స్పీక్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నియమితులైన వివిధ కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ ల అభినందన సభ కార్యక్రమం గురువారం హైదరాబాదులోని ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ విశ్వేశ్వర భవన్ ఖైరతాబాద్ లో నిర్వహించారు. స్పీక్ చీఫ్ అడ్వైజర్ అన్నే సత్యనారాయణ ఆహ్వాన కమిటీ చైర్మన్ అట్టేపల్లి రామ ప్రభు, ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మురళి కుమార్, పాల్గొన్న ఈ సమావేశానికి స్పీక్ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గోపాలం విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. కాగా ఈ క్రింది కార్పొరేషన్ చైర్మన్లు గూడూరు శ్రీనివాస్ పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్, సిహెచ్ బాలరాజు తెలంగాణ బట్టరాజ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చరణ్ కౌశిక్ యాదవ్ తెలంగాణ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ, వాషర్ మెన్ కోపరేటివ్ కార్పొరేషన్ డాక్టర్ దాసరి రాజు, అజయ్ కుమార్, పెరిక కోఆపరేటివ్ కార్పొరేషన్ దొంగరి వెంకటేశ్వర్లు మేర కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ సంఘ వెంకట్రాజశీ, మున్నూరు కాపు కో-ఆపరేటివ్ కార్పొరేషన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, యాదవ కోఆపరేటివ్ కార్పొరేషన్ ఎం రఘునాథ్ యాదవ్, వడ్డెర కో-ఆపరేటివ్ కార్పొరేషన్ గుంజ రేణుక నారాయణ, తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ దూదేం వెంకటరమణ, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ లను ఘనంగా సన్మానించారు. అలాగే వైస్ చైర్మన్ ల నుండి బ్రాహ్మిన్ సంక్షేమ పరిషత్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్,పెరిక కోఆపరేటివ్ కార్పొరేషన్ బుడగం శ్రీనివాస్, మేర కోపరేటివ్ కార్పొరేషన్ ఎం లక్ష్మినారాయణ వాల్మీకి బోయ నగేష్, మున్నూరు కాపు కో-ఆపరేటివ్ కార్పొరేషన్ అల్లం భాస్కర్, యాదవ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ గజ్జి భాస్కర్ యాదవ్, వడ్డెర కోఆపరేటివ్ కార్పొరేషన్ బత్తుల వెంకటేష్ తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జక్కారి అనిత, కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ పరుచూరి మురళి లను ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా స్పీక్ అధ్యక్షులు గోపాల విద్యాసాగర్ మాట్లాడుతూ రానున్న రోజులలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆహ్వాన కమిటీ చైర్మన్ అట్టేపల్లి రామ ప్రభు మాట్లాడుతూ నూతనంగా నియమించబడ్డ కార్పొరేషన్ చైర్మన్లు వైస్ చైర్మన్ లను సన్మానించుకోవడం సంతోషదాయకమన్నారు వీరు వారి సామాజిక వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేసి మన్ననలు పొందాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి చైర్మన్ వైస్ చైర్మన్ లకు సంబంధించిన బంధుమిత్రులు, స్పీక్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**తాండూరు, జూన్ 4 నీలగిరి వార్త :**


అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారాసింగ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం వికారాబాద్ లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినం సందర్భంగా వారికి తాండూరు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# రఘునాథ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ ని తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో " శ్రామిక శక్తి ఆవార్డు గ్రహీత" రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు టిపిసిసి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి , టిపిసిసి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరమల్ల వీరేందర్ గౌడ్ , శ్రామిక శక్తి అవార్డు గ్రహీత"టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఏ- బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉయ్యూరు శ్రీదేవి , శ్రామిక శక్తి అవార్డు గ్రహీత" టీపీసీసీ లేబర్ సెల్ శేరిలింగంపల్లి నియోజక వర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి , టిపిసిసి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దంగుల తిరుపతి రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. మోసిన్ పటేల్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కుమార్ సాగర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# అర్క తల గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించిన గ్రామ సర్పంచ్. గంజాయి రేణుక రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్క తల గ్రామంలో మండల గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది హెల్త్ క్యాంపు నిర్వహించారు. గ్రామ నాయకులు గంజాయి రాములు మాట్లాడుతూ. గ్రామంలో కొన్ని రోజులుగా చాలా తీవ్రంగా ఎండలు కొడుతున్న క్రమంగా ప్రజలు జాతీయ ఉపాధి హామీ పనులకు వెళుతుండడంతో వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు జ్వరంతో కానీ ఒళ్ళు నొప్పులతో కానీ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి వెళ్లి చేయించుకోవడం జరిగిందని రాములు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివలీల భాగయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న. హాస్పటల్ సిబ్బంది.వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు..

**కూకట్ పల్లి నీలగిరి వార్త ..**

గురువారం రోజు శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవియాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాధవరం రంగారావు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజల గుండెల్లో నిలుస్తూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను, విజయాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానుఅని మారబోయిన రవి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారావు అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు , స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షల వెల్లువ కురిపించారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రత్యేక గ్రామ సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి :నీలగిరి వార్త జూన్ 04 :**

99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో వర్షాకాల ముందస్తు చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, జల సంరక్షణ, వన మహోత్సవం, సురక్షిత తాగునీరు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా సంరక్షణ, "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో సురక్షితమైన తాగునీటి సరఫరా కోసం అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రానున్న వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగిస్తూ వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, నీటి వనరులను



సంరక్షిస్తూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామంలో ఐదు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉండగా, ఇప్పటికే ఒక భవనానికి మంజూరు లభించిందని, మిగిలిన భవనాలకు అవసరమైన భూమి అందుబాటులో ఉంటే మంజూరు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడు వీఓ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉండగా, ఒక భవనానికి ఇప్పటికే మంజూరు లభించిందని, మిగిలిన రెండు భవనాలకు భూమి అందుబాటులో ఉంటే మంజూరు కల్పిస్తామని పేర్కొన్నారు. మంజూరైన భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, ఎంపీడీఓ, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**నీలగిరి వార్త గోదావరిఖని:**

కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని గురువారం సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలతో మమేకమై వారి పని పరిస్థితులు, అవసరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు వారి ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు దోహదపడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం తీవ్ర ఎండల నేపథ్యంలో ఉపాధి కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తగినంత నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండ దెబ్బ తగలకుండా ఉండేందుకు కూలీలకు టోపీలు, గ్లూకోవిటా పంపిణీ చేసి వారి సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మక్కన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ మరియు సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, సరైన మార్గదర్శకత్వమే విజయానికి పునాది







**కరీంనగర్‌లో రెసోనెన్స్ ఫౌండేషన్ కేంద్రం ప్రారంభం**

**మాజీ ఐపీఎస్ అధికారి జెడి లక్ష్మీనారాయణ**

**కరీంనగర్ జూన్ 04నీలగిరి వార్త**

6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణతో పాటు, సరైన మార్గదర్శకత్వం ఉంటే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. కరీంనగర్‌లోని రేకుర్తి ప్రాంతంలో రెసోనెన్స్ విద్యాసంస్థల ఫౌండేషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే బలమైన విద్యా పునాదిని నిర్మించుకోవాలని సూచించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్షల దిశగా ప్రారంభ దశ నుంచే నాణ్యమైన శిక్షణ అందించేందుకు రెసోనెన్స్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చంద్రరావు నర్రా మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమబద్ధమైన బోధనా విధానాలు, నిరంతర విద్యా పర్యవేక్షణతో ఫలితాల ఆధారిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఫౌండేషన్ కేంద్రం ద్వారా విద్యార్థుల్లో ప్రాథమిక అంశాలపై పట్టు పెంపొందించి, ఐఐటీ-జేఈఈ, నీట్, ఒలింపియాడ్ వంటి పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమయ్యేలా మార్గనిర్దేశం చేస్తామని చెప్పారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో పోటీ పరీక్షలకు ముందస్తు ప్రణాళిక, సబ్జెక్టులపై సమగ్ర అవగాహన, లక్ష్యాధారిత విద్యాభ్యాసం ప్రాముఖ్యతను వివరించారు. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రెసోనెన్స్ విద్యాసంస్థలు 2001లో రాజస్థాన్‌లోని కోటాలో స్థాపించబడ్డాయి. ప్రస్తుతం దేశంలోని అనేక నగరాల్లో కేంద్రాలను నిర్వహిస్తూ లక్షలాది మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 2018 నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తూ, వేలాది మంది విద్యార్థులు ఐఐటీలు, జాతీయ సాంకేతిక విద్యాసంస్థలు, వైద్య కళాశాలలు, ఇతర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు సాధించేందుకు దోహదపడుతున్నాయి. ప్రస్తుతం ఫౌండేషన్ కేంద్రాలు, పాఠశాల విద్య, ఈ-అభ్యాసం, అంతర్జాతీయ విద్యా అవకాశాల రంగాల్లో కూడా సేవలను విస్తరిస్తున్నాయి. అన్నారు.

# గంజాయి లిక్విడ్ ను రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

**- రూ.6.25 లక్షల విలువైన మత్తు పదార్థం స్వాధీనం**

**నీలగిరి వార్త ములుగు ప్రతినిధి :**

ములుగు జిల్లా ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడివాగు వద్ద పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భారీ మొత్తంలో హషీష్ ఆయిల్ (లిక్విడ్ గంజాయి) పట్టుబడినట్లు ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, రూ. 6.25 లక్షల విలువైన 526 గ్రాముల హషీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఏటూరునాగారం సి. ఐ అనుముల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఏటూరునాగారం పోలీస్ స్టేషన్లో సిఐ శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఏటూరునాగారం ఎస్సై బొంకురి.మహేష్ సిబ్బందితో కలిసి జీడివాగు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నల్లరంగు బకి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నల్లగట్ల సురేంద్ర కుమార్ (30), బండ్ల సాయి (28)గా గుర్తించారు. విచారణలో వారు ఒడిశా రాష్ట్రానికి చెందిన రాజు నాయక్ అనే వ్యక్తి వద్ద నుంచి హషీష్ ఆయిల్ కొనుగోలు చేసినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 526 గ్రాముల హషీష్ ఆయిల్, బజాజ్ ప్లాటినా మోటార్ సైకిల్, వివో మరియు శాంసంగ్ మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్ళు మహేందర్, హరీష్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి.

**కమాన్‌పూర్,నీలగిరి వార్త జూన్ 4:**

కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి అని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఖాజా పాషా కుమార్తె అంజూమ్ సుల్తానా ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి ప్రతిభ చాటుకుంది. ఈ సందర్భంగా గురువారం మైనారిటీ మండల యువ నాయకుడు మెహారాజ్ అహ్మద్ ఖాన్, కమాన్‌పూర్ గ్రామ ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ఆమె విజయాన్ని కొనియాడారు. అలాగే కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన మల్యాల లక్ష్మణ్ కుమారుడు శ్రీవర్ధన్ భారత సైన్యంలో సేవలందించేందుకు అర్హత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశ సేవకు సిద్ధమైన యువకుడిగా శ్రీవర్ధన్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. యువత దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ హుస్సేన్, అఫ్రోజ్ ఖాన్, ముజాహిద్, షోయాబ్, ఆరిఫ్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.





# యూత్ మండలాధ్యక్షుని జన్మదిన వేడుకలు

**కమాన్ పూర్,నీలగిరి వార్త జూన్ 4**

కమాన్ పూర్ మండల బి.ఆర్.ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొమ్మ గాని అనిల్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మంథని రాజగృహలో కమాన్ పూర్ బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ జన్మదినం సందర్భంగా రాజగృహాలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కేక్ కట్ చేపించి, స్వీట్ తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తాటికొండ శంకర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం గ్రామసభలు

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 4, నీలగిరి వార్త**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాయంపేట మండలంలోని గట్ల కనపర్తి గ్రామంలోగురువారం నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం గ్రామాల సమస్యలను గుర్తించి, మౌలిక సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించడం అని తెలిపారు. అలాగే పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు సంక్షేమ పథకాలు సహా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయో లేదో గ్రామస్థులు పరిశీలించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచే సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత గృహ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టిన కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సర్పంచ్ రెడ్డవేణి పర్శరాములు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని సంకెపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రెండో విడత ఇండ్ల నిర్మాణ పనులకు శు భారంభంగా కొబ్బరికాయ కొట్టడం జరిగిందిలితెలంగాణా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో లబ్ధిదారులైన నాంపల్లి సత్యవ్వ, నాగుల రాజేశం ఇండ్లకు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పీడీ వెంకట మాధవరావు డిప్యూటీ ఈఈ ఖాజా ముజఫరుద్దీన్ సర్పంచ్ రెడ్డవేణి పర్శరాములు, గ్రామ కార్యదర్శి వినోద్ కుమార్, ఉపసర్పంచ్ పండుగ శంకర్, ఇందిరమ్మ ఏఈ కళ్యాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మారవేణి రాజు, ఎల్లే అపర్ణ, నరేష్, గ్రామస్తులు మచ్చ తిరుపతి, నాగరాజు తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని తెలిపారు









# మంగళపల్లి గ్రామాన్ని వేములవాడ మండలంలో విలీనం చేయాలి..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### చెక్కపల్లి బస్టాండు నుండి కోరుట్ల బస్టాండ్ వరకు నిరసన బాట పట్టిన మంగళపల్లి వార్డు సభ్యుడు..

### సుదూర ప్రయాణంతో అవస్థలు..వేములవాడ అయితేనే సౌకర్యం..

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామస్తులు తమ గ్రామాన్ని వేములవాడ మండలంలో విలీనం చేయాలనే డిమాండ్‌తో నిరసన గళం విప్పారు. మంగళపల్లి గ్రామానికి చెందిన మూడో వార్డు సభ్యుడు ఉప్పుల జీవరత్నం వినూత్న రీతిలో తన నిరసనను వ్యక్తం చేశారు. గ్రామాన్ని వేములవాడ మండలంలో కలపాలన్న ప్రధాన డిమాండ్‌తో కూడిన ప్లకార్డులు, ఫ్లెక్సీలను శరీరానికి ధరించి ఆయన వేములవాడ కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళపల్లి గ్రామం ప్రస్తుతం కోనరావుపేట మండలంలో ఉందని, అయితే మండల కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 17 నుండి 18 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రవాణా సౌకర్యాలు లేక గ్రామస్తులు, విద్యార్థులు, వృద్ధులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. భౌగోళికంగా మంగళపల్లికి వేములవాడ పట్టణం ఎంతో దగ్గరగా ఉందని,




తెల్లవారుజాము నుంచే తమకు కావాల్సిన నిత్యావసరాలు, ఇతర అవసరాల కోసం తాము వేములవాడ పట్టణంపైనే ఆధారపడుతున్నామని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల కష్టాలను గుర్తించి ప్రభుత్వం మంగళపల్లిని వేములవాడ మండలంలో విలీనం చేయాలని జీవరత్నం డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో పలువురు గ్రామస్తులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# కోకాపేటలోని దొడ్డి కొమురయ్య భవనం లీజ్ కు ఇవ్వలేదు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఐలయ్య కురుమ

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 04.**

గత కొంత కాలంగా దుష్టశక్తులు, సంఘం వ్యతిరేక శక్తులు, అజ్ఞానులు కొంత మంది తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘంపై బడా నేతలపై సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణలు, విమర్శలను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ తిప్పికొట్టారు. ఈ సందర్భంగా గురువారం కోకాపేటలోని ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర కురుమ విద్యార్థుల హాస్టల్ ట్రస్ట్ భవన్, దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనం ప్రాంగణంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కొంత మంది చేస్తున్న తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అలాగే కురుమల ఆరాధ దైర్యం శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి సాక్షిగా ఈ భవనం ఎవ్వరికీ ఎలాంటి లీజుకు ఇవ్వలేదని ఆయన వివరణ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలుపోందేందుకు రాష్ట్ర కురుమలు సహకరించారని, కింది స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగానని పలు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. కాని



తనపై సంఘం పెద్దలపై ఆరోపణలు, విమర్శలు చేయడం తగదని, ఇక నుంచి అవి మానుకుని సంఘానికి, కురుమలకు సేవలు అందించాలని ప్రభుత్వ విప్ ఐలయ్య సూచించారు. ఎంతో ఆసక్తికరంగా జలిగిన ఈ ప్రెస్ మీట్ లో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం కురుమ, కురుమ రాష్ట్ర నాయకులు కొలుపుల నరసింహా, జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు కంకాల శ్యామ్ కురుమ, రాష్ట్ర బీసీ సంఘం నేత గొరిగే కృష్ణ కురుమ, షెపర్డ్ ఇంటర్నేషనల్ సంస్థ తెలంగాణా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బూర్గడ్డ నగేష్ కురుమ, కోశికె శ్రీనివాస్ రావు కురుమ, ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సంఘం నేత డాక్టర్ కె.ఎలెందర్, మణికొండ కార్పొరేటర్ ముత్యాలు, చల్లాపూర్ కార్పొరేటర్ శ్రీశైలం, కార్పొరేటర్ కె పోచన్న, ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బి. భాస్కర్, ఎన్. మల్లేష్, మణికొండ కురుమ సంఘం మండల అధ్యక్షులు డి భాస్కర్, కే. కుమార్, తదితర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యానికి అనుగుణంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.




# కర్ణాటకలో వేములవాడ మార్కెట్ కమిటీ బృందం పర్యటన.. ఆధునిక కొనుగోలు విధానాల పరిశీలన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మార్కెట్ యార్డుల ఆధునీకరణే ధ్యేయం.. క్షేత్రస్థాయిలో పరిశీలించిన చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్కర్ణాటక జనతాగంజ్ మార్కెట్ వసతులపై వేములవాడ పాలకవర్గం ఆరా.. రైతులకు మేలు చేయడమే లక్ష్యమన్న ప్రతినిధులుకర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లా సింధనూరు నియోజకవర్గంలో గల ప్రసిద్ధ జనతాగంజ్ మార్కెట్ యార్డును వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో సందర్శించారు మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ల నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ పర్యటనలో భాగంగా అక్కడి మార్కెట్ యార్డు పనితీరును, విక్రయాల ప్రక్రియను నిశితంగా పరిశీలించింది.?ఈ సందర్భంగా సింధనూరు జనతాగంజ్ మార్కెట్ యార్డులో రైతులకు కల్పిస్తున్న మౌలిక వసతులు,పంట ఉత్పత్తుల కొనుగోలు విధానాలు,వేలం ప్రక్రియ, మరియు డిజిటల్ చెల్లింపుల నిర్వహణ తీరును అక్కడి స్థానిక అధికారులను, వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పంటల నిల్వ సామర్థ్యం,గిడ్డంగుల నిర్వహణ,రైతులకు అందుతున్న సేవలను ఈ బృందం క్షుణ్ణంగా అధ్యయనం చేసింది. ఇతర రాష్ట్రాల్లోని అత్యుత్తమ,ఆధునిక మార్కెటింగ్ విధానాలను పరిశీలించడం ద్వారా మన ప్రాంతంలో కూడా వాటిని అవలంబించి, వేములవాడ పరిసర ప్రాంత రైతులకు మరింత మెరుగైన,పారదర్శకమైన సేవలు అందించవచ్చని పాలకవర్గ ప్రతినిధులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సాధించిన అనుభవాలు వేములవాడ మార్కెట్ యార్డ్ ఆధునీకరణకు, రైతులకు మేలైన వసతులు కల్పించడానికి ఎంతగానో దోహదపడతాయని వారు స్పష్టం చేశారు.?ఈ అధ్యయన పర్యటనలో వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనకయ్య,పాలకుర్తి పరశురాము,ఖమ్మం గణేష్, మానుపాటి పరుశురాములు చెరుకు శంకర్లతో పాటు ప్రముఖ నాయకులు కూరగాయల కొమురయ్య, వకుళాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య,పండుగ ప్రదీప్,రంగు వెంకటేష్, రొమాల ప్రవీణ్ తో పాటు పలువురు ప్రాంతీయ రైతులు మరియు మార్కెట్ కమిటీ ఉన్నతాధికారులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# పర్యావరణ పరిరక్షణ తోనే మానవ మనుగడ.

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా యూత్ ఫర్ సొసైటీ ఫౌండర్, కోడిమాల శ్రీనివాసరావు రూపొందించిన పర్యావరణ పరిరక్షణ గోడపత్రికలను పర్యావరణ డాక్టర్ రతన్ సింగ్ రచించిన పర్యావరణ పరిరక్షణ కు సంబంధించిన కరపత్రములను గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారు ఆవిష్కరిస్తూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దీని నిర్లక్ష్యం చేస్తే తగు మూల్యం చెల్లించక తప్పదని కావున పర్యావరణ పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని ఎంతో అనుభవం కలిగిన మాజీ ఎన్ఎస్ఎస్ అధికారి ,యూత్ ఫర్ సొసైటీ ఫౌండర్ కోడిమాల శ్రీనివాసరావు మరియు పర్యావరణవేత్త డాక్టర్ రతన్ సింగ్ రూపొందించిన కరపత్రం గోడ పత్రికలు ప్రజలను ఎంతగానో చైతన్య పరుస్తాయని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నాను అన్నారు. అలాగే శ్రీనివాసరావు, రతన్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, అలాగే అడవులను సంరక్షించాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించాలి, ప్రజా రవాణా ,సైకిల్ నడకలను ప్రోత్సహించాలి, పర్యావరణ హిత వస్తువులనే వాడాలని, వ్యవసాయంలో రసాయన పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని పర్యావరణ పరిరక్షణ పై ప్రతి ఒక్కరు ఆహ్వాన కలిగి ఉండాలని ఉండటంతో పాటు పర్యావరణ కోసం పాటుపడాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవిశ్రీప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# తూర్పు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి.

## హన్మకొండ జిల్లా కలెక్టర్, జిడబ్లుఎంసి ఇన్చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి.

### ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అధికారులు, బీఎల్వోలతో సమీక్ష

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్, చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో అధికారులు, బూత్ లెవెల్ సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులతో ఇన్చార్జి కమిషనర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ డివిజన్లలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ( ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియ పురోగతి గురించి బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ సూపర్వైజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 59 శాతం మాత్రమే ఎస్ ఐ ఆర్ పూర్తయిందని, ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సంబంధిత డివిజన్లలో బూత్ లెవెల్ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తి చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, శ్రీకాంత్, డిటి సుభాన్, సూపర్వైజర్లు, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ్య వాహనాలు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి.

### మరమ్మతులు పెండింగ్‌లో ఉండొద్దు.

### పారిశుద్ధ్య సేవల్లో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి.

### జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పారిశుద్ధ్య సేవలకు ఉపయోగించే వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిచిపోకుండా, మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేసి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ జీడబ్ల్యూఎంసీ ఇంచార్జి కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.గురువారం జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో వాహనాల నిర్వహణ, మరమ్మతులు, చెత్త సేకరణ, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాహనాల మరమ్మతులు పెండింగ్‌లో లేకుండా వెంటనే పూర్తి చేయాలని, రిపేర్ అవసరమైన వాహనాలను వాహన షెడ్‌లోనే ఉంచి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. చెత్త సేకరణకు ఉపయోగించే ఆటోలు లేదా ఇతర వాహనాలు మరమ్మతులకు వెళ్లిన సందర్భంలో ప్రత్యామ్నాయ వాహనాలను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు.త్వరలో ఏర్పాటు కానున్న 100 టన్నుల సామర్థ్యం గల తడి చెత్త ప్రాసెసింగ్ ప్లాంట్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నగరంలో తడి చెత్త సేకరణను మరింత విస్తరించాలని సూచించారు. రోజుకు 100 టన్నుల తడి చెత్త ప్లాంట్‌కు చేరేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.నగరంలోని అన్ని వార్డుల్లో చెత్త సేకరణ వాహనాలు నిర్దేశిత మార్గాల్లో పూర్తిస్థాయిలో తిరిగేలా రూట్ ఆప్టిమైజేషన్ అమలు చేయాలని, ఎక్కడా ఖాళీలు లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏ ప్రాంతం మిగిలిపోయినా వెంటనే అదనపు వాహనాలను పంపించి సేవలు అందించాలన్నారు.ప్రతి వాహనంలో నాలుగు విభాగాల ద్వారా తడి చెత్త, పొడి చెత్త, గృహ ప్రమాదకర వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. స్వచ్ఛ భారత్



మిషన్ -- 2026 లక్ష్యాల సాధనలో భాగంగా వ్యర్థాల వర్గీకరణ (సెగ్రిగేషన్)పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభానికి ముందే అంతర్గత మురుగు కాలువల పూడికతీత పనులను 100 శాతం పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు కార్మికులను వినియోగించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ సిబ్బంది ప్రతిరోజూ పనులను పర్యవేక్షించి పర్యవేక్షణ రిజిస్టర్లు నిర్వహించాలని సూచించారు.హనుమకొండ, వరంగల్ సర్కిళ్లలో పారిశుద్ధ్య వాహనాలకు ఇంధన సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరించే మలినాలను ఎక్కడా అక్రమంగా డంపింగ్ చేయకుండా అమ్మవారిపేటలోని ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఫీఎస్టీపీ) కు మాత్రమే తరలించేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు4ఈ సమీక్ష సమావేశంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, మున్సిపల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మాధవి, ఎంహెచ్ఓ రాజేష్,డీఈలు, ఐటీ మేనేజర్ రమేష్ శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా.

## పరకాల పట్టణానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త


పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న అడ్వాన్సు ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటుకు సంబంధించి భూమిని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరకాల ప్రాంత యువతకు నైపుణ్య అభివృద్ధి అవకాశాలను పెంచేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ కీలకంగా మారుతుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ అందించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వ్యవసాయం, విద్య, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశలో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.అడ్వాన్సు ట్రైనింగ్ సెంటర్ నిర్మాణం ద్వారా పరకాల పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందుతుందని అన్నారు. అలాగే పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని, అందులో భాగంగానే రాజుపేట సమీపంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి, ఏటీసీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరకాల పట్టణ అభివృద్ధికి,యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా ఏటీసీ ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు.



# కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్.

కమాన్ పూర్‌నీలగిరి వార్త జూన్ 4.

రామగిరి మండలం రామయ్య పల్లె ఉపసర్పంచ్ వివిధ శుభకార్యాలలో పాల్గొన్నారు.సిద్ధపల్లె గ్రామంలో గురువారం చొప్పరి గాంధీ వసంత దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ (నామకరణ) కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది.ఈ కార్యక్రమానికి డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య, బుధవారపేట గ్రామ ఉప సర్పంచ్ బుద్దార్థి విజయ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టాలి.

జయశంకర్ భూపాలపల్లి.జూన్ 4నీలగిరి వార్త

ప్రజా ప్రణాళిక ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభలను జిల్లాలోని మహదేవ్పూర్ మండలం అంబటిపల్లి, పెద్దంపేట, ఎనకపల్లి రాపల్లి కోట గ్రామపంచాయతీలలో గురువారం నిర్వహించారు.. ఇట్టి గ్రామసభలకు స్థానిక సర్పంచ్ అధ్యక్షులుగా వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో గ్రామపంచాయతీలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీలలో ప్రతిరోజు పారిశుద్ధ్యం నిర్వహించాలని, అదేవిధంగా కాలువల పూడికతీత మరియు ముళ్ళ పొదల తొలగింపు మరియు వీధి దీపాలలో చెడిపోయిన బల్బులను తొలగించి నూతన బల్బులను ఏర్పాటు చేయాలని గ్రామంలో అందరికీ త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అంతేకాకుండా ఎన్నికల సంఘం సూచించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మాట్లాడుతూ అర్హులైన పౌరులు ఓటర్ల జాబితా నుండి తప్పిపోకుండా చూసుకుంటూ, మరణించిన, నకిలీ పౌరులు ఓటర్ల పేర్లను తొలగించడం వంటి ప్రక్రియ సర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి గ్రామసభలకు మండల అధికారులు అయిన తహసిల్దార్ మరియు ఏ రవీంద్రనాథ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉపాధిహామీ ఏపీఓ శ్రీనివాస్ మరియు అగ్రికల్చర్ మరియు ఎలక్ట్రిసిటీ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈవో, ఏ ఈ పాల్గొన్నారు.




# నేడు తాళ్లపూడి, గోపాలపురం మండలాల్లో ఎమ్మెల్సీ సోము వీర్రాజు పర్యటన

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్సీ సోము వీర్రాజు తాళ్లపూడి మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండలంలో పలుచోట్ల నిర్వహించే మొక్కలు నాటే కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారు.పర్యటన వివరాలు: ఉదయం 7:00 గంటలకు: తాళ్లపూడి మండలం యోగేశ్వరపురం హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంతో పర్యటన ప్రారంభమవుతుంది. అన్నదేవరపేట హైవే రోడ్డు మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. తాళ్లపూడి మండల పర్యటన ముగించుకుని, గోపాలపురం మండలంలో ఏర్పాటు చేసిన పలు అధికారిక, పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో సోము వీర్రాజుతో పాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, కొవ్వూరు నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారుఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తాళ్లపూడి మండల బీజేపీ అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు అందరూ సమయానికి హాజరై ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈవిఎం గోదాం తనిఖీ

### భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త: జూన్ 04:**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈ.వీ.ఎం. లను భద్రపరిచిన గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ఈ.వీ.ఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సి.సి. కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్, రాజకీయ పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**నీలగిరి వార్త: ,గోదావరిఖని:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గోదావరిఖనిలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో నిర్వహించిన క్లస్టర్ స్థాయి ప్రత్యేక వార్డు సభలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు, స్థానిక అవసరాలు, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా నిరంతరం పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.






## చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలి

**కమాన్ పూర్ నీలగిరి వార్త: జూన్ 4.**

చిన్నారులను అంగన్వాడి సెంటర్లలో చేర్పించాలి అని బుధవారం పేట (రామయ్య పల్లె) సర్పంచ్ కన్నూరి రవీందర్ అన్నారు. గురువారం రామగిరి మండలం, బుధవారం పేట (రామయ్య పల్లె) గ్రామంలో సర్పంచ్ కన్నూరి రవీందర్ ఆధ్వర్యంలో టీచర్స్ శ్రీదేవి, జ్యోతి అధ్యక్షతన అంగన్వాడీ సెంటర్లు లో బడి బాట ప్రోగ్రాం ను నిర్వహించారు. దీనిలో భాగంగా అంగన్వాడీ స్కూల్ పిల్లల కు స్కూల్ యూనిఫామ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ విజయ , వార్డ్ మెంబెర్స్, అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, జ్యోతి, ఏ ఎన్ మ్ శ్యామల, భారతి, తల్లులు, పిల్లలు, ప్రజలు పాల్గొన్నారు.



# గ్లోబల్ సిటీ దిశగా కరీంనగర్ వేగవంతమైన అడుగులు






### ఆల్ ఇండియా మేయర్ల మండలి సమావేశంలో హిందీ ప్రసంగంతో ఆకట్టుకున్న మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ జూన్ 04నీలగిరి వార్త:**

కరీంనగర్ నగరం వేగంగా గ్లోబల్ సిటీగా ఎదుగుతున్నదని, ఇది తెలంగాణకు గర్వకారణమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఋషికేశ్‌లో జూన్ 3, 4 తేదీల్లో జరిగిన ఆల్ ఇండియా మేయర్ల మండలి 117వ సమావేశంలో పాల్గొన్న ఆయన, పూర్తి హిందీలో ప్రసంగించి సభికుల ప్రశంసలు అందుకు న్నారు.సమావేశంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, మంత్రులు, ఎంపీలు, మేయర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, స్మార్ట్ సిటీ అంటే కేవలం సాంకేతిక పరిజ్ఞానం కాదని, ప్రజల జీవితాలను సులభతరం చేయడమే అసలు లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీ మిషన్‌లో ఎంపికైన కరీంనగర్‌లో ఆధునిక నగరాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. స్మార్ట్ రహదారులు, నాణ్యమైన పాదచారుల మార్గాలు, మెరుగైన మురుగునీటి వ్యవస్థ, నగరవ్యాప్తంగా నిఘా కెమెరాలు, నియంత్రణ కేంద్రం ద్వారా భద్రతా చర్యలు చేపడుతున్నామని వివరించారు. అలాగే స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన రహదారులు, అందమైన ఉద్యానవనాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రసంగం చివరలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారిగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి మేయర్ పదవిని దక్కించుకోవడం పార్టీకి చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. ధన్యవాదాలు తెలియజేస్తూ జైహింద్, భారత్ మాతాకీ జై నినాదాలతో ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం

### గ్రామాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

### సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

### అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్.ఐ.ఆర్. లక్ష్యం

### గోళ్లపాడు గ్రామ సభలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ఖమ్మం నీలగిరి వార్త: జూన్ 4:**

భవిష్యత్తు తరాల కోసం మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలోనీ రైతు వేదికలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే ముఖ్య వేదికలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేసి, ప్రజలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిపై గ్రామ స్తులతో చర్చించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్స హించాలని సూచించారు. పంటల మార్పిడి విధానంపై రైతులకు అవ గాహన కల్పిస్తూ, వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్న నేపథ్యంలో బోర్‌వెల్ సౌకర్యం కలిగిన రైతులు షార్ట్ డ్యూరేషన్ వరి సాగు చేపట్టవచ్చని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధా న్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలలో చెత్తను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న జనాభా నేపథ్యంలో పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని, ప్రస్తుతం స్వచ్ఛమైన తాగునీటి కోసం డబ్బులు చెల్లిస్తున్నామని, భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలి కోసం కూడా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలు మెరుగైన జీవనం సాగించాలంటే పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఒకేరోజు కుంభవృష్టి తరహా వర్షాలు కురిసి వరదలు సంభవిస్తున్నాయని, అడవుల నరికివేత కారణంగా కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. కోతుల సమస్యకు తక్షణ పరిష్కారం లేదని, గ్రామస్థులు తమ జీవన విధానంలో మార్పులు చేసుకుంటేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. జిల్లాకు సమగ్ర విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరాన్ని వివరించిన కలెక్టర్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మురుగు కాల్వల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ చర్యలు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వరదల సమయంలో ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి లోతట్టు ప్రాంతాల నుంచి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలి పోవడం, విద్యుత్ స్తంభాలు, పెద్ద చెట్లు కూలిపోవడం వంటి ఘటనలతో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. రహదారులు, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో అధికారుల హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో సెల్ఫీలు తీసుకోవడం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. పాతబడిన ఇళ్లలో నివసించే వారు భారీ వర్షాల సమయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు లేదా ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వరదల సమయంలో అనవసరంగా బయటకు వెళ్లవద్దని, విపత్కర పరిస్థితుల్లో హీరో అవ్వాలని ప్రయత్నించవద్దని హితవు పలికారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ద్వారా ఓట్లు తొలగిపోతాయనే ప్రచారం పూర్తిగా అపోహ మాత్రమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం అనంతరం పలు మార్లు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించారని, ఓటరు జాబితా శుద్ధీకరణే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, డూప్లికేట్ ఓట్లు మాత్రమే తొలగిస్తామని చెప్పారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోరని భరోసా కల్పించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి మిగిలిన ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను నమోదు చేసి ప్రభుత్వం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒక దానిని జతచేసి సమర్పించాలని సూచించారు. జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30లోగా సమర్పించాలని సూచించారు. జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి పత్రం సమర్పించాలని తెలిపారు. డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ను విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి జ్యోతి, ఆత్మ పిడి బి.సరిత, ఏవో ఉమా నగేష్, పశు వైద్యులు జగ్గులాల్ సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు




# ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి...

**కమాన్ పూర్ పాలకుర్తి జూన్ 4.నీలగిరి వార్త:**

రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి అని పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు.పాలకుర్తి మండలం, బసంత్‌నగర్, ఈసాలతక్కలపల్లి మరియు ఎలకలపల్లి గ్రామాల లో ఈ రోజు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలలో మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన 'ఖేతీ బచావో అభియాన్' కార్యక్రమ ఉద్దేశాలను వివరించారు.

**ఇందులో రైతులకు వివరించారు.**

1. ఎల్‌నినో ప్రభావం: వాతావరణ మార్పుల వల్ల పంటల పై ఎల్‌నినో చూపే ప్రభావం, దానిని తట్టుకునేందుకు రెవరి కొయ్యకాళ్లు, ఇతర పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, భూోత్సాహం: నీటి వృథాను అరికట్టి, తక్కువ నీటితో అధిక లాభాలనిచ్చే పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. 4. స్వల్పకాలిక సన్నరక వరి వంగడాలు: తక్కువ రోజుల్లో చేతికొచ్చే, మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న సన్నరక వరి వంగడాలను సాగు చేయాలని రైతులకు సూచించారు.రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# వేములవాడలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు.. పాల్గొన్న చైర్మన్ పుల్కం రాజు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

**రాబోయే వర్షాకాలంపై మున్సిపల్ ముందస్తు అలర్ట్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి: వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**



రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజల ఆరోగ్యం, వార్డుల సమగ్ర ప్రగతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో ఉత్సాహంగా సాగింది. ఇందులో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 14, 15, 25వ వార్డుల్లో గురువారం ప్రత్యేక వార్డు సభలను ఏర్పాటు చేశారు. ఈ సభలకు మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్డు సభల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకే పాలనను అందించాలనే సత్సంకల్పంతో ఈ ప్రగతి ప్రణాళికను రూపొందించిందని పేర్కొన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో పట్టణంలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డు ప్రజలకు సుదీర్ఘమైన అవగాహన కల్పించారు. దోమల నివారణకు, అంటువ్యాధులు వ్యాపించకుండా ఉండటానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరలను ఇదే కార్యక్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ఇంతకుముందు కేవలం మహిళా సంఘం లో ఉన్నటువంటి మహిళలకు మాత్రమే చీరలను పంపిణీ చేశారని కానీ ప్రస్తుతం దానిని సవరించి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.పట్టణ పరిశుభ్రతలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ... ఇండ్ల నుంచి వచ్చే చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై, ఖాళీ స్థలాలలో, మురికి కాలువలలో వేయవద్దని చైర్మన్ హితవు పలికారు. ఇళ్లలోనే తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి, ప్రతిరోజూ ఉదయం వచ్చే మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకే అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో త్వరలోనే ప్రత్యేక సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, డ్రైనేజీల క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ వంటి చర్యలను మరింత ఉధృతం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ గృహాల ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి, భవిష్యత్తులో వేసవి కాలంలో కూడా నీటి కొరత రాకుండా ఉంటుందని, పరోక్షంగా సకాలంలో వర్షాలు కురవడానికి ఇవి ఎంతో దోహదపడతాయని వివరించారు.వార్డుల అభివృద్ధిపై స్థానికులకు పూర్తి భరోసా ఇస్తూ... వార్డు ప్రజలకు ఎలాంటి మౌలిక వసతుల సమస్యలు ఉన్నా, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాల వంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే వార్డు అధికారుల దృష్టికి లేదా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశాల్లో మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, 25 వార్డ్ కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ పాల్గొని శాంతిభద్రతలు, వార్డు ప్రణాళికలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ క్షేత్రస్థాయి సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు ఆయా వార్డుల మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సభలను విజయవంతం చేశారు.

# అనంతపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**పర్యావరణం పరిరక్షణ మరియు ప్లాస్టిక్ వాడుకం నివారణ వారోత్సవాలు**

**గ్రామ సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం ఆధ్వర్యంలో**


రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పర్యావరణం పరిరక్షణ మరియు ప్లాస్టిక్ వాడుకం నివారణ వారోత్సవాలు పై గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ అధికారులు తడి చెత్త -పొడి చెత్త మరియు పిల్లల డ్రై ఫ్యాడ్ నాలుగు రకాల ప్లాస్టిక్ వాడకాలు ఆడవద్దు అని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్, భూపతి ఎంపీడీవో రాధ,ఎంఈఓ, ఐకెపి ఏపీఎం కళ్యాణి, ఏపీఎం ఉపాధి హామీ రాజయ్య , ఏఈఓ అగ్రికల్చర్ ప్రవీణ్, భగీరథ మిషన్ ఏఈ జిపిఓ లత, ఇరిగేషన్ ఏఈ కార్తికేయ గ్రామ సర్పంచ్ చిలుక బాబు, ఉపసర్పంచ్ సుజాత అనిల్, పాలకవర్గ సభ్యులు స్వర్గం కిరణ్, కవ్వంపెల్లి కళ్యాణ్, జోగినిపెల్లి ప్రవీణ్ ,కంబాల లక్ష్మి మొగ్గయ్య ఐతం లహరి శ్రీనివాస్, ఐతం అంజయ్య, ఐకెపి సీసీ శ్రీనివాస్ సిఏ కల్పన, గ్రామ సమైక్య సభ్యులను పద్మ, లత ,భారత స్వప్న లక్ష్మి గ్రామ ప్రజలు యువతియువకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేత గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి టీపీసీసీ డీఏసీ షోకాజ్ నోటీసు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Hyderabad-500001. Tel: 040-24603718 Fax: 24602383

Shyam Mohan Anantula MBA, LL.B
Chairman, Intellectual Cell
Vice – Chairman, Disciplinary Action Committee

Dr Mallu Ravi
MP and Chairman , DAC

4th June, 2026

To
Shri Gaddan Chandra Shekhar Reddy,
PCC General Secretary,
Kamareddy District.

SHOW-CAUSE NOTICE

The DAC, TPCC has received complaints against you, from public representatives of Kamareddy district, several press reports against your antiparty statements in public meetings, also alleging your involvement in a number of criminal cases etc. it is also noted that you made undesirable public comment about a senior leader damaging his reputation and also Congress party's image.

As such, you are hereby called to give detailed written explanation before DAC within seven days - before 11th June, 2026.

Shyam Mohan A.
Vice-Chairman, DAC, TPCC

Dr.Mallu Ravi
MP & Chairman, DAC, TPCC

PS: Some of the copies of complaints/representations received are enclosed for your understanding and written reply.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) క్రమశిక్షణా చర్యల కమిటీ (డీఏసీ) కామారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి షోకాజ్ నోటీసు జారీ చేసింది.డీఏసీ చైర్మన్, ఎంపీ డాక్టర్ మల్లు రవి మరియు డీఏసీ ఉపాధ్యక్షుడు శ్యామ్ మోహన్ అనంతుల సంయుక్తంగా జారీ చేసిన నోటీసులో, కామారెడ్డి జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలకు సంబంధించిన పత్రికా కథనాలు, అలాగే ఇతర పేలుడు పదార్థాలతో సంబంధించిన కేసు, మరియు మున్సిపాలిటీలోని పాత సామాను అమ్మిన కేసు మరియు భూ కబ్జాలపై కేసు అలాగే అతనిపై దాదాపు 13 ఎఫ్ఐఆర్లు, 420 కేసులు ఆధారాలతో సహా వచ్చిన ఆరోపణలపై కమిటీ దృష్టికి వచ్చిన అంశాలను ప్రస్తావించారు.

అదేవిధంగా, పార్టీకి చెందిన ఒక సీనియర్ నాయకుడిపై చేసిన వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించాయనే ఆరోపణలు కూడా నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి పూర్తి స్థాయి లిఖితపూర్వక వివరణను ఏడు రోజులలోగా, అంటే 11 జూన్ 2026 లోపు డీఏసీకి సమర్పించాలని చంద్రశేఖర్ రెడ్డిని నోటీసు ద్వారా ఆదేశించారు. ఫిర్యాదులు మరియు ప్రాతినిధ్యాల ప్రతులను కూడా నోటీసుకు జతచేసినట్లు టీపీసీసీ డీఏసీ వెల్లడించింది. వివరణ అందిన అనంతరం పార్టీ నియమ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలపై కమిటీ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# భూంపల్లి గ్రామంలో గ్రామదేవతలకు బోనాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి; నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి తదితర గ్రామంలో గ్రామదేవతలైన నల్లపోచమ్మ, పోలేరమ్మ. నాయకమ్మ, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ. ఐదు చేతుల పోచమ్మ. పిల్లి పోచమ్మ. అమ్మవార్లకు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలన్నీ ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.ప్రతి ఏడాది నిర్వహించే బోనాల పండుగ గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి భావనకు ప్రతీకగా నిలుస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరిన భక్తులు ప్రత్యేక బోనాలు సమర్పించి తమ కృతజ్ఞతను తెలియజేశారు.

ఈ సందర్భంగా మహిళలు కొత్త కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా అలంకరించి, వాటిలో అన్నం, పాలు, బెల్లంతో నైవేద్యం సిద్ధం చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి, తలపై బోనాలు మోసుకుంటూ డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గ్రామ దేవాలయాలకు చేరుకున్నారు. గ్రామ వీధులన్నీ భక్తి గీతాలు, జైజై ధ్వనులతో మారుమోగాయి.

అమ్మవారికి బోనాలతో పాటు పట్టు వస్త్రాలు, గాజులు, కొబ్బరికాయలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక మొక్కులు చెల్లించారు.బోనాల ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాల మోత, పోతరాజుల నృత్యాలు, శివసత్తుల ఆటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళారూపాలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామదేవతల ఆశీస్సులతోనే గ్రామాల్లో శాంతి, సుభిక్షాలు నెలకొంటాయని విశ్వసిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని, ఈ వేడుకలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాల్లో ప్రత్యేక పూజలు, హారతులు, భజనలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతల అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, వ్యవసాయంలో సమృద్ధి కలగాలని, గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని భక్తులు ప్రార్థించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్. ఉపసర్పంచ్ దానే రాజయ్య. సదాశివ నగర్ మాజీ ఎంపీపీ గైని అనసూయ రమేష్. వార్డ్ మెంబర్లు కుమ్మరి కాశయ్య. మొగ్గం రజిత సుమన్. ముకుంద గారి సుధాకర్ రావు. . అంజనీ బాయి గోపాలరావు. గడిల లత దత్తు రావు.మొగ్గం రాజమణి రమేష్. బండ శీను. మొగ్గం బాలరాజ్. మొగ్గం సాయిలు మరియు గ్రామ పెద్దలు మహిళామణులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.

**లారీ ఢీకొని ప్రైవేట్ డ్రైవర్ మృతి**

కమాన్ పూర్, నీలగిరి వార్త: జూన్ 4 .

రామగిరి మండలం కల్వచర్ల వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడు గురువారం సాయంత్రం మృతి చెందాడు. మంథని--పెద్దపల్లి ప్రధాన రహదారిపై కల్వచర్ల గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కల్వచర్ల గ్రామానికి చెందిన మరుపక రమేశ్(35) దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్వచర్ల కు చెందిన మరపాక చెందిన రమేశ్ (35) అనే ప్రైవేట్ డ్రైవర్ తన బైక్‌పై వెళ్తుండగా, వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో తీవ్ర గాయాలతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు.సమాచారం అందుకున్న రామగిరి పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు.

# జూన్ 7న మంథని నుండి యాదగిరిగుట్ట, స్వర్ణగిరి దేవాలయాలకు ప్రత్యేక బస్సు

**-మంథని ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి -మంథని డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్**

మంథని ప్రతినిధి, నీలగిరి వార్త: , జూన్ 04:

మంథని డిపో నుండి యాదగిరిగుట్ట, స్వర్ణ గిరి టెంపుల్ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీ ప్రకటించినట్లు మంథని డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్ తెలిపారు. మంథని నుండి సూపర్ లగ్జరీ బస్సు జూన్ 7వ తేదీన(ఆదివారం) ఉదయం 6.00 గంటకు బయలుదేరి రాత్రి 10 గంటలకు తిరిగి మంథని కి చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్రలో భాగంగా యాదగిరిగుట్ట, స్వర్ణ గిరి, భద్రకాళి టెంపుల్, వెయ్యి స్తంభాల గుడి, దర్శించుకోవచ్చు అని తెలిపారు. ఇట్టి బస్సులో పెద్దలకు 1200 రూపాయలు పిల్లలకు 900 రూపాయలు చార్జీ ఉంటుందని తెలిపారు. కావున మంథని పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు. సీట్ బుక్ చేసుకోవడానికి 9948671514, 9959225923 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

# గాంధీభవన్లో షబ్బీర్ అలీ పై కామారెడ్డి నేతల ఫిర్యాదు





**సానుకూలంగా స్పందించిన క్రమశిక్షణ చైర్మన్ మల్లు రవి**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మామిళ్ళ అంజయ్య, కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియ ఆధ్వర్యంలో ఫిర్యాదులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి కి ఫిర్యాదు చేయగా సానుకూలంగా స్పందించారు.

కామారెడ్డిలో పార్టీలో గ్రూప్ తాగాదాలకు ఆజ్యం పోస్తున్న మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ వ్యవహార శైలీపై పీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వర్గం ఆధ్వర్యంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ప్రముఖంగా అంశాలు ప్రస్థావించారు. కామారెడ్డి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షులు, నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోటీ చేసిన సమయంలో మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ వర్గం పనీ చేయని కారణంగా రేవంత్ రెడ్డి ఓటమి పాలయ్యారు. షబ్బీర్ అలీ కామారెడ్డి బదులుగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేయగా షబ్బీర్ అలీ అనుచరులు మాత్రం కామారెడ్డి నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ గెలుపు కోసం పనీ చేయని కారణంగా రేవంత్ రెడ్డి ఓటమి చెందారని బహిరంగ సత్యం. ఆ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి ఇంచార్జిగా వ్యవహరించి ప్రచారం నిర్వహిస్తే షబ్బీర్ అలీ అనుచరులు మాత్రం పనీ చేయకుండా నిరాకరణ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి గెలుపు కోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, అప్పటి మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ ల ఆధ్వర్యంలో అహర్నిశలు శ్రమించడం జరిగింది. షబ్బీర్ అలీ 1989 ఎన్నికల నుంచి పోటీ చేస్తూనే వస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం మూడు నియోజకవర్గాల పరిధిలో ముఖ్యంగా కామారెడ్డి, (ఎల్లారెడ్డి ఉప ఎన్నిక), నిజామాబాద్ అర్బన్ నుంచి మొత్తం తొమ్మిది సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయగా, కేవలం రెండు సార్లు మాత్రమే (1989, 2004) గెలుపొందారు. ఆ తర్వాత ఏ ఎన్నికల్లో విజయం సాధించలేదు. ద్వితీయ శ్రేణి నేతలకు మాత్రం అవకాశం కల్పించకుండా నిర్లక్ష్యం చేశారనేది బహిరంగ సత్యం. కొత్త నేతలను ఎదగనియకుండా, యూత్ కు అవకాశం కల్పించకుండా, పాత నేతలకు, సీనియర్స్ కు అవకాశం కల్పించక పోవడంతో కాంగ్రెస్ పార్టీని విడాల్సిన దుస్థితి కామారెడ్డి నియోజకవర్గంలో ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంతో మంది సీనియర్స్, నియోజకవర్గ స్థాయి నాయకులు పార్టీ నుంచి పొమ్మనలేక పోగొట్టిన చరిత్ర షబ్బీర్ అలీ కుటుంబంపై ఉంది. ఒక్కసారి నియోజకవర్గంలో అధిష్టానం సర్వే చేసి అన్ని విషయాలు తెల్సుకోవాలని విజ్ఞప్తి చేయుచున్నాము. కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ తమ్ముడు మహ్మద్ నహీం అరాచకాలు అంతా ఇంతా కాదు. ఏఅధికారికి పోస్టింగ్ కావాలన్నా... ట్రాన్స్ఫర్ కావాలన్న ఆయన చెప్పిందే వేదం. ఇక్కడికి ఏ శాఖలో అయినా బదిలీపై రావాలన్న షబ్బీర్ అలీ సోదరుడు నహీంను ముందుగా సంప్రదించి అమామ్యాలు సమర్పించనిదే పనీ కాదు. ఎస్సై నుంచి మొదలుకొని డిఎస్పీ, తహసీల్దార్, ఎంపీడివో, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు ఎవరైనా మండల స్థాయి అధికారుల నియామకంలో షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులను కలవాల్సిన పరిస్థితి ఇక్కడ తయారైంది. 2026 మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డిలో 49 వార్డులు ఉండగా షబ్బీర్ అలీ తరుపున 40వార్డులకు టికెట్స్ ఇవ్వగా వీరిలో 16మంది గెలుపొందారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వర్గంకు 9 సీట్లు ఇవ్వగా ముగ్గురు గెలుపొందారు. మిగిలిన 6గురు అభ్యర్థులను షబ్బీర్ అలీ, ఆయన సోదరుడు నహీం, కుమారుడు ఇలియాస్, కుటుంబసభ్యులు మహ్మద్ ఇసాక్ షేర్, సోహెల్ లు ఓడించారని కామారెడ్డిలో మాత్రం కోడైకూస్తుంది. ఇక్కడ మరో వర్గం ఎదగకుండా ఉండేందుకు కుట్రలకు పాల్పడుతు కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణం అయ్యారు. ముఖ్యంగా మూడు చోట్ల ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలిపించి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడంలో కీలక పాత్ర పోషించిన ఘటనలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీలో అర్హులైన చైర్మన్ అభ్యర్థులు ఉన్నపటికీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన అభ్యర్థికి కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ స్థానం కట్టబెట్టిన ఘనమైన చరిత్ర షబ్బీర్ అలీ కి దక్కింది. కామారెడ్డి 38వ వార్డ్ నుంచి ఇండిపెండెంట్ గా విజయం సాధించిన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ వద్ద 4కోట్ల డీల్ చేసుకొని చైర్పర్సన్ స్థానం ఇప్పించరనే విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచినా అభ్యర్థులు ఉన్నప్పటికీ డబ్బుల కోసమే ఇండిపెండెంట్ అభ్యర్థికి చైర్మన్ స్థానం కల్పించిన చరిత్ర సీనియర్ నేత షబ్బీర్ అలీ కే దక్కింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ని ఓడించిన నేతలతో, కొండల్ రెడ్డిపై దాడికి యత్నించిన నేతలతో షబ్బీర్ అలీ వర్గం పనీ చేస్తుంది. వారికీ మున్సిపల్ కౌన్సిలర్ టికెట్లు ఇచ్చిన ప్రజాబీమొదం పొందక ఓటమి చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. టిపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జీసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామజిక కార్యక్రమాలు ముమ్మరంగా చేపడుతున్నారు. తాము కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే సీనియర్ నేత షబ్బీర్ అలీ మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అవకాశం వచ్చిన ప్రతిసారి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. కామారెడ్డి పట్టణ పరిధితో పాటు నియోజకవర్గంలో ఆయా మండలాల పరిధిలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తుంటే మాత్రం మమ్మల్ని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. తమ అనుచరులపై, తమపై పోలీస్ అక్రమ కేసులు పెట్టడం, బెదిరింపులకు పాల్పడటం చేస్తున్నారు. పార్టీలో యువతను, మహిళలను చేర్చి పనీ చేస్తుంటే షబ్బీర్ అలీ ఆయన తమ్ముడు1989 నహీంలు మాత్రం భయందోళనకు గురి చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. గత కొన్ని నెలలుగా కామారెడ్డి నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు నీరుపేదలకు పుస్తె మట్టెల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేసే పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, వంట సామాగ్రి పంపిణీ, వైద్య సహాయం చేస్తు పార్టీ పటిష్టతకు కార్యక్రమాలు చేపడుతున్నాము. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సలహాలు, సూచనలతో కామారెడ్డి నియోజకవర్గంలో విరివిగా, ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నాం.గత 40 ఏళ్లుగా కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లేదు. షబ్బీర్ అలీ నివాసంలో మాత్రం కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవలే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంను ఎల్లారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యేలు మదన్ మోహన్, లక్ష్మి కాంత్ రావ్ సహకారంతో నూతన జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయించడం జరిగింది. అప్పటి నుంచి మాపై కక్ష కట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారు. కామారెడ్డి నియోజకవర్గం కేంద్రంలో యువత కోసం జాబ్ మేళా నిర్వహించగా 3500 నిరుద్యోగ యువత హాజరు కాగా, వీరిలో 500మందికి వివిధ ప్రయివేట్ కంపెనీలలో ఉద్యోగాలు రావడం జరిగింది. దింతో ఓర్వలేక తమపై తమ టీం పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుంటే షబ్బీర్ అలీ తో పాటు వారి తమ్ముడు నహీం, కుమారుడు ఇలియాస్, కుటుంబ సభ్యులు మహ్మద్ ఇసాక్ షేర్, సోహెల్ తదితరులు పార్టీ కార్యక్రమాల్లో జోక్యం చేసుకుంటాన్నరు. కామారెడ్డి కాంగ్రెస్ పార్టీలో కుటుంబ పాలనలాగా కొనసాగిస్తూ పార్టీని తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని ఎదగనియ్యకుండా ఉన్నారు. ఇప్పటి వరకు 40ఏళ్లుగా ఎవరిని నియోజకవర్గం దాటకుండ తమ అధీనంలో ఉండే విధంగా తయారీ చేసుకొని చేస్తున్నారు. ఒకసారి కామారెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గంలో అధిష్టానం దృష్టి పెట్టి చక్కదిద్దాలని కార్యకర్తలం కోరుతున్నాం. రాబోయే రోజుల్లో కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా కలిసి కట్టుగా కృషి చేస్తాం. కాబట్టి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్ లు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కామారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మామిళ్ళ అంజన్న, కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియా, డీడీసీ ఉపాధ్యక్షులు నిమ్మ విజయకుమార్ రెడ్డి, పంపరి లక్ష్మణ్, సబ్బని హరికృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, తాటి లావణ్య ప్రసాద్, క్రిడా అధ్యక్షులు నర్సాగౌడ్,మాజీ కౌన్సిలర్లు సలీం, రంగ రమేష్ గౌడ్ మాధవి, చాట్ల వంశీ దీక్షిత, పిడుగు మమత సాయిబాబా, శంకర్రావు, జమీల్, చింతల రవీందర్,మామిళ్ళ రమేష్, కామారెడ్డి సేవాదళ్ యూత్ అధ్యక్షులు నర్సుల మహేష్ శిరీష, గంగుల్ రెడ్డి, సుదర్శన్, ధర్మ గౌడ్, బండారి శ్రీకాంత్, శేఖర్, బల్ల శ్రీనివాస్, అరవింద్, వేణు,కోటేశ్వర్, అరుణ్, ఆబిద్, మున్ను, కర్ణాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాహుల్, పండు శ్రీకాంత్, శశి, షాహిద్ ఉన్నారు.

# ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం





**ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 532 గ్రామపంచాయతీలలో విడతల వారీగా ప్రత్యేక గ్రామసభలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు జూన్ 4, 6, 8, 10 తేదీలలో గ్రామసభలు నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా గురువారం జిల్లాలోని 136 గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా దోమకొండ మండలంలోని గొట్టుముక్కుల గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు.ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్–-2026ను గ్రామపంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ , ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు.గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ా×=–2026), పంటల మార్పిడి, బడిబాట కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ గ్రామ సభలో ఎఫ్ డి ఓ, డి పి ఓ, హార్టికల్చర్, డి ఎల్ పి ఓ, సర్పంచ్, గ్రామస్తులు, తదితరులు

# వర్షాల నేపథ్యంలో రోడ్డుపై పడిన చెట్టును తొలగించి రాకపోకలు పునరుద్ధరించిన బీబీపేట్ పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గురువారం కురిసిన వర్షాల కారణంగా బీబీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాంపల్లి గ్రామ సమీపంలో ఒక భారీ చెట్టు రోడ్డుపై పడిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకున్న వెంటనే బీబీపేట్ ఎస్ఐ, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో రోడ్డుపై పడిన చెట్టును తొలగించి రహదారిని పూర్తిగా క్లియర్ చేశారు. దీంతో వాహనాల రాకపోకలు తిరిగి సజావుగా పునరుద్ధరించబడ్డాయి.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి అవసరమైన చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి ప్రజలకు సేవలందించడం పోలీసు శాఖ బాధ్యతగా భావిస్తూ విధులు నిర్వర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర వేంటనే స్పందించి రహదారిని క్లియర్ చేసిన బీబీపేట్ పోలీసు సిబ్బందిని అభినందించారు. అలాగే పోలీసులకు సహకరించి చెట్టు తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్న సీతారాంపల్లి గ్రామస్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇలాంటి సందర్భాల్లో ప్రజలు పోలీసులకు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు.






# కామారెడ్డిలో భారీ వర్షం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంతో పాటు నియోజకవర్గంలని వివిధ మండలాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కామారెడ్డిని అతలాకుతలం చేసింది. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ డ్రెయినేజీ నీటితో చెరువులను తలపించేలా మారాయి. దాంతో వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. వర్షపు నీటిలో పలు వాహనాలు మునిగిపోయాయి.ప్రధానంగా నిజాంసాగర్ చౌరస్తా, లయోలా స్కూల్ చౌరస్తా, పాత బస్టాండ్, సిరిసిల్ల రోడ్, విద్యానగర్ కాలనీ, బతుకమ్మ కుంట, పంచముఖి హనుమాన్ కాలనీ ప్రాంతాల్లో రహదారులన్నీ నీటితో నిండిపోయాయి. పట్టణంతో పాటు ఆయా మండలాల్లో భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ఉండిపోయింది. భారీ వర్షానికి రైతులు ఆగమయ్యారు. ధాన్యం కాపాడుకోవడానికి శతవిధాలా ప్రయత్నించారు.అయినా రైతులకు ఫలితం దక్కలేదు. కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం కుప్పలు, కాంటా చేసి నింపిన ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి. దాంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇప్పటికే ధాన్యం రైస్?మిల్లులకు వెళ్లకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను అకాల వర్షం నిండా ముంచింది. సుమారు గంట పాటు పడిన వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.








# కొత్రేపల్లి నూతన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా మాణిక్యం

## వికారాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ చిట్టి గిద్ద కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎన్నిక

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా ఇన్చార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ వికారాబాద్ మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ వేయడం జరిగింది గ్రామ అధ్యక్షులుగా మాణిక్యం మాదిగ అధికార ప్రతినిధి పెంటయ్య మాదిగ ఉపాధ్యక్షులు గిరి మాదిగ పాండుమాదిగ ప్రధాన కార్యదర్శి సురేష్ కార్యదర్శులు నాగేష్ మాదిగ మల్లేష్ మాదిగ కోశాధికారి శేఖర్ ప్రచార కార్యదర్శులు రాంచెంద్రయ్య రవి కుమార్ కార్యవర్గ సభ్యులు శేఖర్ మాదిగ మల్లయ్య మాదిగ రాంచేద్రయ్య మాదిగ యాదగిరి మాదిగ సలహాదారు ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు




# యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తే సహించం

## - పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లిప్రతినిధి, నీలగిరి వార్త**



యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తే సహించమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ తెలంగాణలోని యువత ఒక్క విషయం స్పష్టంగా గమనించాలని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర నాయకుల మాటలు నమ్మి యువత తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేసుకోవద్దని సూచించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రజలు ఆ పాలనను దగ్గర నుంచి చూశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఏడాదిలోనే సుమారు 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేసి, పారదర్శకంగా నియామకాలు చేపట్టిందని తెలిపారు. యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ముఖ్యంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం గా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించాల్సింది పోయి, బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో అపోహలు సృష్టిస్తూ యువతను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేసే వారిని ప్రజలు క్షమించరని అన్నారు. యువతను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. తెలంగాణ యువత అభివృద్ధి, ఉద్యోగా ల కల్పన, రాష్ట్ర పురోగతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.వాస్తవాలను గుర్తించి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని తెలంగాణ యువతకు ఆయన పిలుపునిచ్చారు.

# పంట అవశేషాలను కాల్చొద్దు.. భూమిలో కలియదున్నండి

## -రైతులకు వ్యవసాయ అధికారుల సూచన...

**హుజూరాబాద్/ జూన్ 04 నీలగిరి వార్త**

పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం ద్వారా నేల సారవంతత పెరిగి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. హుజూరాబాద్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామ శివారులో రైతు గూడూరి స్వామిరెడ్డి తన పొలంలో రోటరీ మల్చర్ సహాయంతో పంట అవశేషాలను భూమిలో కలియదున్నే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ ఏడీఏ జి. సునీత మాట్లాడుతూ.... పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం వల్ల నేలలో సేంద్రియ కార్బన్ పెరగడంతో పాటు నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలు తిరిగి నేలలో కలుస్తాయని తెలిపారు. దీంతో నేల నిర్మాణం మెరుగుపడి, నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, ఉపయోగకరమైన సూక్ష్మజీవుల వృద్ధికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు. అలాగే నేల కోత తగ్గి, దీర్ఘకాలికంగా పంట దిగుబడులు మెరుగుపడతాయని చెప్పారు.అదే పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని పోషకాలు నష్టపోవడంతో పాటు సేంద్రియ పదార్థం తగ్గిపోతుందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా నేలలోని ఉపయోగకర సూక్ష్మజీవులు నశించడంతో పాటు వాయు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు.అంతేకాకుండా అగ్నిప్రమాదాల ప్రమాదం కూడా ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నిఖిల్ కుమార్, రైతులు గూడూరి స్వామిరెడ్డి, దండ వెంకట రమణా రెడ్డి, గూడూరి మల్లారెడ్డి, బండి సమ్మయ్య, గూడూరి చైతన్యరెడ్డి, అరె రామ చంద్రం, గూడూరి లక్ష్మారెడ్డి, చెవుల సమ్మయ్య, కాటిపల్లి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హయత్ నగర్ సత్యనగర్ కాలనీలో ఘనంగా 'సాయి కృప ప్లే స్కూల్' ప్రారంభోత్సవం





**హయత్ నగర్ నీలగిరి వార్త :**

చిన్నారుల సమగ్ర అభివృద్ధి, సృజనాత్మకత మరియు నాణ్యమైన విద్యా ప్రమాణాలే లక్ష్యంగా హయత్ నగర్,సత్యనగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన 'సాయి కృప ప్లే స్కూల్ ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ప్రముఖులు, విద్యావేత్తలు, తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. నేటి ఆధునిక ప్రపంచంలో చిన్నారులకు చిన్నతనం నుంచే బలమైన విద్యా పునాది వేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సాయి కృప ప్లే స్కూల్ ఆధారిత ఆధునిక విద్యా విధానాల కలయికతో, పూర్తిగా కార్యాచరణ ఆధారిత పద్ధతిలో ఇక్కడ బోధన అందిస్తున్నట్లు తెలిపారు. కేవలం చదువే కాకుండా పిల్లల మానసిక వికాసానికి ఉపయోగపడే ప్రత్యేక మైండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. చిన్నారులకు ఎంతో అనుకూలమైన, పూర్తి సురక్షితమైన క్యాంపస్‌తో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సహాయక సిబ్బందిని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల పిల్లల కోసం ప్రత్యేక రవాణా సౌకర్యం కూడా అందుబాటులో ఉందని, ప్రస్తుతం పరిమిత సంఖ్యలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని స్పష్టం చేశారు. ఈ శుభ సందర్భంగా హయత్ నగర్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాలను సందర్శించి, చిన్నారుల విద్యా ప్రయాణానికి తమ ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూపర్ స్పెషాలిటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

**కమాన్ పూంనీలగిరి వార్త జూన్ 4.**



సూపర్ స్పెషాలిటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్.జి.త్రీ, ఎపిఎ అధికార ప్రతినిధి బి.సుదర్శనం గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి ముఖ్య వైద్యాధికారి సూచనల మేరకు, ఈనెల 7 తేదీ ఆదివారము రోజున ఏరియా హాస్పిటల్, రామగుండం-1 నందు సూపర్ స్పెషాలిటి మెడికల్ క్యాంపు నిర్వహించబడుచున్నది. అస్టర్ ప్రైమ్ హాస్పిటల్ హైదరాబాద్ నుండి కార్డియాలజీ (గుండె సంబంధిత వ్యాధులు), న్యూరాలజీ (నరాల సంబంధిత వ్యాధులు), యూరాలజీ (మూత్రపిండాల శస్త్రచికిత్స), నెఫ్రాలజీ (కిడ్నీ సంబంధిత వ్యాధులు), గ్యాస్ట్రో ఎంటరాలజీ (జీర్ణకోశ వ్యాధులు) ఇట్టి విభాగాలకి సంబంధించిన సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్స్ ఈ క్యాంపునకు రావడం జరుగుచున్నది.సూపర్ స్పెషాలిటీ క్యాంపు నందు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఏరియా హాస్పిటల్ రామగుండం నందు శనివారం సాయంత్రంలోగా తమ హాస్పటల్ బుక్ తో రిజిస్ట్రేషన్ చెసుకొనగలరు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొన్న వారు మాత్రమే సూపర్ స్పెషాలిటి క్యాంపుకు అనుమతిం చబడతారు.ఈనెల 7వ తేదీ ఆదివారము రోజున ఏరియా హాస్పిటల్, రామగుండము నందు జరుగనున్న సూపర్ స్పెషాలిటి వైద్య శిభిరంలో పాల్గోని ఇట్టి అవకాశం సద్వినియోగించుకొనగలరని తెలియజేయనైనది.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పనిచేయుచున్న అధికారులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎంఎస్- ఈ కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు, వారి భార్య/భర్తలు, అన్నిగనుల, విభాగాలలో పనిచేయు అధికారులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఇట్టి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జైపాల్ సేవలు అభినందనీయం

**నీలగిరి వార్త ,డిండి:**

ఇటీవల ఉద్యోగ బదిలీలలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం తిప్పారెడ్డి పల్లి క్లస్టర్ లో వ్యవసాయ విస్తరణ అధికారిగా గత కొన్ని సంవత్సరాలుగా సేవలు అందించి బదిలీపై అదే జిల్లా బల్మూర్ మండలానికి వెళుతున్న మూడావత్ జైపాల్ కి మండల కేంద్రంలోని ఎడ్లగడ్డతండా రైతులు గురువారం సన్మానం చేసి వీడ్కోలు పలికారు.ఉద్యోగ రీత్యా జైపాల్ సేవలు అభినందనియమని ఉద్యోగ బదిలీ సహజమని అన్నారు.ఉద్యోగ పరంగా ఉత్తమ సేవలు అందించారని అన్నారు. సన్మానించిన వారిలో గిరిజన రైతులు మూడావత్ రవీందర్, మూడావత్ పర్వతాలు,మూడావత్ లక్ష్మీపతి,శ్రీను,హన్మంతు,సురేష్,గణేష్,దంజిలాల్, శంకర్, పాండు తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్ కమిటీ గోదాంను పరిశీలించిన అదనపు కలెక్టర్

**జయశంకర్ భూపాలపల్లి జూన్ 4,నీలగిరి వార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఏఎంసి గోదాం, రుద్ర కాటన్ మిల్లు మరియు మీనాక్షి జిన్నింగ్ మిల్‌ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గోదాంలలో సరైన వసతులు కల్పించడం, తగిన భద్రతా చర్యలు తీసుకోవడం, ధాన్యం నాణ్యతను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఓదాలలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభ

## -పలు సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించిన అధికారులు

**మంథని ప్రతినిధి,నీలగిరి వార్త , జూన్ 04:**


మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గురువారం సర్పంచ్ నాగుల శారద రాజయ్య అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ప్రజలందరికీ పారిశుద్ధ్యం గురించి పొడిచెత్త తడిచెత్త వేరువేరుగా చేసే విధానం గురించి, విద్యుత్తు అవసరాల గురించి, హెల్త్ పరంగా ఆరోగ్యం గురించి, అగ్రికల్చరల్ ఫ్యాడి విత్తన రకాల గురించి, ఎరువులు రసాయన మందులు తగ్గించే వాడకం గురించి అన్ని విధాల ప్రజలకు వివరించి గ్రామసభ ద్వారా అవగాహనగా కల్పించారు. ఈ గ్రామ సభలో ఎంపీడీవో కె శ్రీజ రెడ్డి, ఎంపీఓ ఎండి షబ్బీర్ భాషా, రెవెన్యూ డిటి ఎలక్షన్ రాంబాబు, ఎలక్ట్రిసిటీ ఏఈ సాయి,అగ్రికల్చర్ ఏవో నవ్య, ఏ ఈ ఓ మురళి, ఏ ఎస్ఐ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జిపిఓ నూకల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగుల రాజయ్య, ఉపసర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు ముత్యాల లక్ష్మణ్, పల్లె హర్షణ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# చేపల వలలో చిక్కుకొని యువకుడి మృతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



చెరువులో చేపలు పట్టడానికి వలతో వెళ్లిన యువకుడు అదే వలలో చిక్కుకొని ఊపిరాడక మృతి చెందాడు. ఈ ఘటన కామారెడ్డి పెద్ద చెరువులో చోటుచేసుకుంది.

స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సరంపల్లి గ్రామానికి చెందిన బోడదారి స్వామి(25) బుధవారం సాయంత్రం కామారెడ్డి పెద్ద చెరువు లో చేపలు పట్టడానికి వల తీసుకుని బయలుదేరాడు. చేపల కోసం వల వేసిన స్వామి ప్రమాదవశాత్తు అదే వలలో చిక్కుకున్నాడు. అందులోంచి బయటకు రాలేక ఊపిరాడక మృతి చెందాడు. స్వామి మృతదేహాన్ని గురువారం ఉదయం గుర్తించగా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్?కు తరలించారు. కాగా స్వామి తల్లి పదేళ్ల క్రితం చనిపోగా తండ్రి మిషన్ భగీరథలో పని చేస్తున్నాడు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో ఆ తండ్రి రోదన అందరిని కంటతడి పెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.